7647

పలనాడు



రచన:

బెల్లంకొండ సూర్యప్రకాశరావు



ప్రాప్తిస్థానం:

శ్రీ బెల్లంకొండ సూర్యప్రకాశరావు

నాగార్జునసాగర్

ప్రథమ ముద్రణము
ప్రతులు 1000

మూల్యం : 2–00

జూపిటర్ ప్రింటింగ్ ప్రెస్
బ్రాడీపేట :: గుంటూరు-2

పీఠిక

" స్వాగతము "

భారతమువలెనే పలనాటి భారతము పెక్కు కావ్యముల కుపజీవ్యము. శ్రీనాథ రచిత మగు 'పలనాటి వీరచరిత్ర' యొక్కటియే నేటి కుపలభ్య మగు ప్రాచీన కావ్యము. అదియు సమగ్రము కాదు. ఆధునిక కాలమున నవలగా, నాటకముగా, కావ్యముగా, ఖండకావ్యముగా, బుఱ్ఱకథగా పలనాటివీరుల కథ సొగసులు దిద్దుకొని ప్రసిద్ధి కెక్కినది.

భారతమువలెనే పలనాటి భారతమును లోక ధర్మమునకు దర్పణము పట్టుచున్నది. మానవుల మానసికోద్వేగములను, సంవేదనా వేదనములను, ఆలోచనానుభవములను, సంబంధ బాంధవ్యములను, మత రాజకీయ నిశ్చయములను, సంఘర్షణములను ప్రతిఫలింప జేయుచున్నది సన్నివేశముల యందును, వ్యక్తులయందును గూడ రెండు కథలకు సామ్యము స్పష్టముగా కనిపించుచున్నది. దరిదాపు పరిణామము కూడ నొక్క మాదిరిగనే యున్నది. కావుననే భారత కథవలెనే పలనాటి భారత కథయు ఆంధ్ర హృదయముల నిత్యాకర్షణగా నలరించు చున్నది.

అనుగు రాజునకు మైలమాదేవియు, వీరవిజ్జల దేవియు భార్యలు. మైలమాదేవికి నలగామరాజు, నరసింగరాజు నని యిరువురు నందనులు గలరు. వీరవిజ్జల దేవికి మలిదేవుడు, బాల మలిదేవుడు, పిన మలిదేవుడు నని ముగ్గురు కొమాళ్ళు గలరు. బ్రహ్మనాయుడు మంత్రియై యుండెను; అనుగురాజు తరువాత నలగామరాజు రాజ్యమునకు వచ్చెను. ఆ పిమ్మట రెడ్డి నాగమ్మ యొట్లో నలగాముని వశము చేసికొని, మంత్రిణియై బ్రహ్మనాయనికి ప్రతిపక్షమునందు నిల్చెను. పరిస్థితులనుబట్టి మలిదేవాదులు రాజ్యమును పంచుకొని బ్రహ్మనాయనితో పాటు గురజాల రాజ్యమునకు పోయిరి. నాగమ కుతంత్రములు సాగుచునేయుండెను. వేడుకగా కోడిపందెముల నెపమున మలిదేవుల రాజ్యము నపహరించెను. పందెపు నియమము ప్రకార మడవులకేగిన మలిదేవుల మందలను దోపిడి చేయించెను. ఇంక నెన్నో చేసెను. గడవు గడచిన పిమ్మట బ్రహ్మనాయడు తమ రాజ్యమును తమ కిమ్మని నలగామరాజు కడకు అతని యల్లుడైన అలరాజును దూతగా పంపెను.

దౌత్యము ఫలింపలేదు గాని నాగమ్మ మాయోపాయమున కలరాజు హతుడయ్యెను. నలగాముని కూతురు పేరమ్మ సహగమనము చేసెను. ఇవంతయు బాల చంద్రాది బాలవీరుల ఉద్రేకమును గల్పించెను. సంధి సంప్రదింపుల చాటున నాగమ సమరసన్నాహములు సాగించుచుండెను. యుద్ధము తప్పని సరి యయ్యెను. పేరొందిన మహావీరులందరును మ్రందిరి. గురజాల పక్షమున బ్రహ్మనాయుడు మిగిలెను; మాచెర్ల పక్షమున నలగామరాజు మిగిలెను; నాగమ్మ మంత్రాంగఫలము సస్యశ్యామలమగు పలనాటి సీమను రుద్ర భూమిని జేసి వదలినది - ఇది సంక్షిప్తముగా పలనాటి కథ.

"పలనాడు" అను ప్రస్తుతకావ్యమును శ్రీ వెల్లంకొండ సూర్య ప్రకాశరావుగారు రచించిరి. ఇతివృత్తమును బట్టి, అనేక విషయక మగుటను బట్టి దీనిని కథాకావ్యముగా పరిగణింపవచ్చును. కాని నిర్వహించిన తీరునుబట్టి దీనిని ఖండకావ్యమని యనుటయే సమంజసము. సన్నివేశ క్రమమునుబట్టి యన్వయసహితముగ కథను నడిపించుట యొక పద్ధతి. దీని యందు నాటకమందువలెనే సంధి పంచకమును సమన్వయము నొందింపవల యును. కథా గతిని బట్టి కొంతమేర నీరస సన్నివేశములకును స్థలము నీవలసి వచ్చును. ఇక్షుకాండమునందు పర్వముల నడిమి భాగము రసవంతమై యుండును. అయినను కాండము సమగ్రముగా నుండవలయునన్న పర్వముల యునికి తప్పదు. కథ ప్రసిద్ధమైనప్పుడు, సారభూతములైన సన్నివేశములనే తీసికొని సాహిత్య సముజ్జ్వలముగా సాక్షాత్కరింప జేయుట రెండవ పద్ధతి. ప్రస్తుత గ్రంథమున నిదే పద్ధతి యనుసరింపబడినది. అందువలన సన్నివేశముల నను సంధించు సూత్రము మాత్ర మిచ్చుట సుకరముగా లభ్యము కాదు. కావుననే యిది యేకవస్తుకమయ్యును ఖండకావ్యమే కావలసి వచ్చుచున్నది. ప్రబంధకావ్యమే తైలచిత్రము వంటిగో కాగా, ఖండ కావ్యము రేఖాచిత్రము వంటిదగును. దేని ప్రభావము దానిది; దేని ప్రాభవము దానిది.

శ్రీ సూర్యప్రకాశరావు కథను సంధించిన తీరులో నొక గడుసుదన మున్నది. ఖండ ఖండములుగా సాగిన కథ కొక యఖండత్వము చేకూరినది. ప్రారంభమున బ్రహ్మనాయడు చెన్నకేశవుని దర్శించి స్తుతించును. అట్లే

తిగి పతిసమాప్తి యందు బ్రహ్మనాయుడు చెన్నకేశవుని దర్శించి, దశావతార స్తవము గావించును. ఇట్లు కవిశ్రీ ఆద్యంతములను సమన్వయమును సాధించిరి. మంగళాదియు మంగళాంతము నగునట్లు కావ్యమును నిర్వహించిరి. ఆలయమున బ్రహ్మనను జూచిన పౌరులు "ఈ మహాభక్తుండే యేనాడు పలనాడు నరచేతి కాపుతో నరయువాడు" మన్నగు విధముగా ననుకొనిరి. ఇది ప్రారంభ సన్నివేశము. అంతిమ సన్నివేశమునందు మరల పౌరులనుకొన్న మాటలను దెల్పుటకు కవిశ్రీ ఇదే పద్యమును పునరుక్తము గావించుకొనిరి. ఇది నాటకీయమగు నొక శిల్పము. "బ్రహ్మనాయుడు మంత్రి మా భాగ్యవశత" యను కడపటి పంక్తి మాత్రము "బ్రహ్మనాయుడు మరలె మా భాగ్యవశత" యని కొంచెము మార్పునొందినది. ఇట్లు పద్యమును పునరుక్తము చేయుట బ్రహ్మనాయనిలోని వికార రాహిత్యమును దెల్పును; లేదా ప్రజలకు బ్రహ్మనాయని యందుగల విశ్వాసాభిమానముల యథాపూర్వస్థితిని దెల్పును. ఇంతే కాక, ప్రథమ సన్నివేశము నందలి యీ పద్యము బ్రహ్మనాయని శీలమును, జీవిత లక్ష్యమును నిరూపించుచున్నది. బ్రహ్మనాయుడు మహాభక్తుడు - విరాగి - రాజయోగి - శాంతిమూర్తి. ఈతడు భక్తుడగుటయే కాక ప్రజల కభయహస్త మందిచ్చు ఘనసంపన్నుడు కూడ నని ధ్వనించుచున్నాడు. విరాగియే యైనను ప్రజల యందు అనురాగము కలవాడు - ఈ విధముగా బ్రహ్మన మంత్రిని ప్రత్యక్షమునొనర్చుటలో ప్రౌఢి మెరయుచున్నది.

కథా విషయమును నాటకీయముగా సంభాషణల రూపమున వెలువరించు చాతుర్యము పుష్కలముగా కనిపించుచున్నది. అర్థాలంకారములను వాడుటలో మంచి సామర్థ్యమున్నది—

"ఘన గర్జారవముల్ తటిల్లతను సంగాతమ్ముగా నుండు నట్లన వీరో
చిత భాషణమ్ము కరవాలాఘాత సంయుక్తమై చన" మన్నగు

విధముగా సన్నివేశ సౌందర్యము నినుమడింప జేయుచున్నది.

నాగమాంబ మున్నగు వారి మాటలు వారి వారి స్వభావముల కనుకూలముగా నుండును. స్థితిని చిత్రించునపుడు గూడ ఆయా పాత్రల స్వభావము నావిష్కరించునట్లు జరుగుచుండును "నాగమ తనకు నాలోచనా

గృహమ్ము" అని మొదలిడిన పద్యమున క్రోధమో, కసియో, కుత్సితమో యామె ముఖమునందు కన్పించుచున్నవని చెప్పి, వెంటనే "ఉన్నదచట నాకు కన్నమదాసు" అని ఆటవెలది సందుకొనుట యెంతయు నౌచిత్య పోషకముగా నున్నది.

కన్నమదాసు మహావీరుడు, నాగమయన్న లక్ష్యములేని వాడు; ఆమె కుతంత్రముల గుట్టు బాగుగా నెఱిగినవాడు. కోశము దోచుకొనుటకు వచ్చిన దొంగల గుంపుతో "బంగరులున్న కొల్లగొని పట్టుక రండని పంపె మిమ్ము, మీ బంగరు తల్లి! పాపము! అభాసయి నారట పిచ్చినాన్నలు" అని మున్నగు విధముగా పలుకును. నాగమను గూర్చి 'బంగరుతల్లి' యనియు దొంగలను 'పిచ్చినాన్నలు' అనియు ననుట కన్నమదాసులోని ఆత్మధైర్య మునే కాక, నాగమ్మ మున్నగువారి వెకిలితనమును గూడ వెలువరించు చున్నవి. ఇంత తేలికమాటలలో వారి నీసడించుట యీ పెలతో పోడుచుట కంటె ప్రభావవంతమైనది.

సంక్రాంతి వర్ణనము సమయము సముచితముగా నున్నది. భోగిమంటలు చుట్టును జేరిన పిల్లలు "తెలుగు నేలకు చలిలేని దిటవు గూర్చు భోగి పాటలుంగా" ననిపింతురని తన దేశాభిమానమును కవి నిరూపించుకొనెను.

మంచిపోటు సందర్భమున —

"ఆలకై పోరుచుదకు ప్రాణాల కోలుకు
వెన్ను చూపె పల్నాడని వినెను రాజు;
ఆలకై పోరుచుదకు ప్రాణాలు విడిచి
నందు కన్న దేగె దివికని వినెను మంత్రి"

పల్నాడు పారిపోయిన వార్త విన్నాడు నలగామరాజు. తన పక్షములోని వాడు ప్రాణముమీది యాశతో పలాయనము సాగించెననుట రాజున కవమానము. ఆ యవమాన వార్తయే నలగామున కందినది. వెంకు నోదు పశువుల రక్షణకొఱకు ప్రాణములను బలిపెట్టిన మహావీరుడు. ఈ గౌరవ వార్త విన్నవాడు బ్రహ్మనాయుడు. తన పక్షములోని వారు ప్రాణములను కూడ లెక్కచేయక పోరుచున్నారనుట తనకు గర్వకారణము.

ఉట్టి వార్తయే బ్రహ్మనకు చేరినది. మందపోటులో నలగామరాజే యపమానము నొందెనని, బ్రహ్మనకు గౌరవమే కలిగెనని యీ రెండు పంక్తులలో కవిశ్రీ నిరూపణము.

అలరాజు రాయబారము సూటిగా, తీవ్రముగా నిర్వహింప బడినది. నాగమను ప్రత్యాఖ్యానము చేయుటలో అలరాజు సమర్థుడనిపించుకొని నాడు. మాటలమధ్యలో వారి వారి ముఖభావములను గూడ నాతడు గమనించుచునే యుండెను. అందు వలననే "నాగమ కన్నులెఱ్ఱ నయినన్, నలగాముడు జేవురించినన్ పోగలవాడ కాను" అని పల్కెను. పాత్రి చేతనే యిట్లు పల్కించి, యెదుటి పాత్రిల ముఖభంగిమలను వర్ణించు శ్రమను కవి నిపుణముగా తప్పించుకొనుట యిచట స్పష్టము. దూతకు కావలసిన శక్తియు నిందువలన ద్యోతిత మగుచున్నది. ఇట్టి ప్రతి సన్నివేశమును చక్కని కళాఖండముగా రూపొందిన దనుట వాస్తవము.

కోడిపందెముల సందర్భమున పందెముపైని పందెము నొడ్డుటలు హెచ్చించుకొను ఉత్సాహవిశేషముగా, కథాగతి సముచితముగా సాగినవి. కుక్కుటములు ప్రాణములను లెక్కసేయక పోరినవని తెల్పి "ఆ తమనాత గాథ మంచు కందరకున్ దెలియు" నని కవి యొక్క మాటలో తేల్చివేసెను ఇట్లు చెప్పుటలోనే సన్నివేశ సారమును తేర్చి పలుకుటయున్నది; అసారము నన్యథాకరించుట యున్నది. ఏది యెంత చెప్పక విడువవలయునో తెలియుట కూడ కవి కంతే ముఖ్యము. ఇక్కడ చెప్పక విడుచుటలో కవిత చిక్కదనమును సంతరించుకొన్నది.

ఇట్లు చెప్పుకొనుచు పోయిన నెంతైన నున్నది. భావగత ప్రౌఢిని సమగ్రముగా సమీక్షించుట కిచ్చట వ్యవధి చాలదు. కొంతకు కొంత ఇట్లు చూచితిమి. ఛందో వ్యాకరణ విషయములందు అవాంఛితమైన సడలింపు కొంత కనిపించుచున్నది. దానిని పరిహరించుట యవసరము. దోషము లేకుండుట ఉత్కర్షకు హేతువు కాక పోవచ్చును. దోషము లేనంత మాత్రమున ఒక వ్యక్తిని గొప్పవాడని యనము. ఒక గొప్పవాని యందున్న దోషము వాని యపకర్షకు హేతువగుట లోకసిద్ధము. కావ్యలోకమున గూడ నంతే. 'నాడు మాచర్లలో సంఘ మాటలాడ' 'డా కాల యందియు

తన నెరిగించెడి [illegible] యున్నగాని యతి భంగమైనది. [illegible] సంపాదిలో ముద్రగా[illegible] వ్యాకరణ దోషము లేటు చేసి యున్నవి. ఇట్టి [illegible] ముద్రాపక స్థానము వచ్చి నప్పుడు [illegible] చేయుట [illegible] కలదు. నాక[illegible] పాదాంతము లందు [illegible] యున్ననూ గాని [illegible] యగీకార్యము [illegible]. ఇట్టి [illegible] ముద్రణమున నవరించ[illegible] గల దని [illegible].

మందపోటు [illegible], బాలచంద్రుని యుద్ధ [illegible] — [illegible] మరణము కరుణము - మాచాల సన్నివేశము [illegible] శృంగార [illegible] ము [illegible]. బాలచంద్రుని మరణా[illegible] మున్న గీతపద్యము కరుణ [illegible] యద్భుత చిత్రణము.

బ్రహ్మనాయుని [illegible] బ్రహ్మన పల్కిన పలుకులం[illegible] సందేశము కూడ నిమిడి యున్నది. ప్రభువుల [illegible], ప్రజల [illegible]చన జీవిత పరమార్థము, మత ప్రయోజనము, భగవదారాధనము, నిరాయుధ [illegible]ణము, [illegible] - మున్నగు [illegible] బ్రహ్మన పల్కిన [illegible]లందు కవి యాత్మీయత గోచరమగు చున్నది. కవి యొక్క సమకాలిక భావ [illegible] వివేకము [illegible] ముఖమున నభివ్యక్తము [illegible] సమ్మతము కూడ నై యున్నది.

ప్రతి సన్నివేశమున రసానుకూలమగు వాతావరణమును సృజించు కొనుట కవి కర్తవ్యము. అట్టిది ఖండకావ్య విషయమున కష్టసాధ్యము. అయినను శ్రీ [illegible]రావుగారు తమ శబ్దార్థ చమత్కృతి సామర్థ్యమున, భావనా సామర్థ్యమున నొక యుదాత్తతను సంతరించి పెట్టిరి. అది యే [illegible] సర్వ నిర్వాహకము కాగలదు. అది లేనినాడు ఎన్ని యున్నను లేనట్లే. ఆ యుదాత్తతయే యున్నచో, ఆ యుజ్జ్వలతలో నితరములగు నీడలు పారాడు నవకాశము లేదు. కావ్యమునకు కావలసిన గతియు సమకూడును; ఫలితముగా సహృదయ పాఠకుని భావలోకము సమున్మేషము నొందును; ఆనంద మందిరము ద్వారములం తెరచుకొనును. అస్తు!

కృతజ్ఞత

ఆవేశం ఆంధ్రుల సొమ్ము. ఆంధ్రుల ఆవేశపూరితమైన గాథ పలనాటిగాథ. ఆవేశం అనర్థాలకు మూలకారణం కాని కవిత్వానికి మాత్రం కాదు. ఆవేశంలేని కవిత్వం అంతగా శోభించదు. నేను ఆంధ్రుడను; పైగా గుంటూరు మండల నివాసిని. నాకు ఆవేశం ఉంది; కవిత్వావేశమూ ఉంది.

నా కవిత్వావేశంలో దొర్లిన "పలనాడు" లోని "అనర్థాల"ని చక్కగా సరిదిద్ది పరిష్కరించిన శ్రీమాన్ ధనకుధరం వేంకటాచార్యులవారికి నా కృతజ్ఞతాపూర్వక నమస్సులు. నా హృదయావేశాన్ని ద్విగుణీకృతం చేసే మణిదర్పం లాంటి పీఠిక నొసంగిన సహృదయులు శ్రీ టి. భాస్కరరావుగారికి హృదయపూర్వక వందనములు.

సకాలంలో చక్కగా కావ్యాన్ని ముద్రించి యిచ్చిన జూపిటర్ ప్రెస్ వారికి నా కృతజ్ఞత.

—రచయిత.

అంకితము

మనుజుని కీర్తి దాహమున కూయని స్వార్థము గుర్తెరింగి నే
తనియక నన్నుగన్న తలిదండ్రుల కీర్తిని శాశ్వతమ్ముగా
మనుప దలంచి నా కలుగు మానుష మంకితమిత్తు సుబ్బయా
ర్యునకును ఈశ్వరమ్మకు సమూర్జిత మీ పలనాటి కావ్యమున్

ఆంధ్రదేశాన 'మాచర్ల' యను పురమ్ము
వీరయోధుల గాథల సాటి మీరి
కలదు పలనాటిలో దాని కతల నెపుడు
తెలుగు వారెల్ల మరువక పలుకు చుంద్రు !

కాలగతి వీడు వేరు రూపాలు దాల్చె
ప్రభుతమారెను కాలప్రవాహ వశత;
తరతరమ్ములు కాలాన తరలిపోయె
మిన్ను మారక నిలిచె నే మన్ను తోకటె !

చెన్నకేశవస్వామి వేంచేసియున్న
దేవలమ్మది, మాచర్ల కీర్తి పోయి
చూడ గలవోయి నేటికి; నాడు మంత్రి
బ్రహ్మనాయుని పూజల బడయుస్వామి !

పలనాడు

"శ్రీరమా హృదయాబ్జ వశీకరాప్తి
పొంగు మనసున సతతమ్ము ప్రోచుగాక
అలుగురాట్ప్రభు సంతాన మట్లు ప్రజల
కీర్తి మా వీట గల చెన్నకేశవుండు.

తలచిన మాత్ర పాతక వితానములన్ పరిమార్తు వంట! నిన్
పిలచిన మాత్ర దీనుల కపేక్షితముల్ సమకూర్తు వంట! నిన్
గొలిచిన గల్గు లాభములు కోట్లగొలందులు ఒక్క నోటితో
పలుకగ నెట్లు? ఆదిఫణి పల్క నశక్యము చెన్నకేశవా!

లేశము పాపమేని, లవలేశము జాలియు చూపబోక తా
పాశము బూని మన్నపయి పర్వున వచ్చు యముండు; దాన నా
నాశన మేనె తెచ్చుకొను సంతతము మున్నె నశించు పాపముల్
కేశవ! సేం మురారి! నిను కీర్తన సేసిన చెన్నకేశవా!

ఎవ్వాడు నిన్ను పూజయొనరింపక వేరు భజించుచుండునో
ఎవ్వాడు నీదు నామము స్మరింపక వేరు దలంచుచుండునో
ఎవ్వాడు నీకు ప్రీతి నొనరింపక వేరు యతించుచుండునో
ఎవ్వాఁడు నిల్చు పాపమయి ఈ ధర నాతడు చెన్నకేశవా!

చెన్నని గొల్చి తీరవలె చేసినపాపము లెల్ల వాయ న
త్యున్నతమైన సౌఖ్యములతో అలరారగ ఈడులేని సం
పన్నత నల్వురాడుకొను భాగ్యము కల్గగ అంతెకాని వే
రున్నదె ఎవ్వరిన్ కొలువనుండిన దేవుల చెన్నకేశవా!

గురుతర కార్య భారమునకున్ నను పిల్చితి దేవ దేవ! నా
చరితము ధన్యమయ్యె; ప్రజసౌఖ్యము నాయది యంచు తెల్పగా
పరగెడు రీతి నాదగు ప్రవర్తన యుండెను నట్లు సేయు నీ
చరణము లంటి వేడెదను సర్వము నీ దయ చెన్నకేశవా!"

అనుచు ప్రార్థించి భూమిని సాష్టాంగుడగుచు
బ్రహ్మనాయుడు ప్రశంసలు పలుకుకొనెను;
చెన్నకేశవు దినము పూజించునపుడు
మంత్రి రావలె పూజాసమాప్తి కొఱకు.

"ఈ మహాభక్తుడే ఏనాడు పలనాడు
సరిచేతి కాపుతో సరయువాడు
ఈ బల్ విరాగియే ఈక్షణ మాత్రాన
సర్వప్రజా సౌఖ్య సాధకుండు
ఈ రాజ యోగియే మారాజు నలగాము
కనుసన్న పాలింపగలుగువాడు
ఈ శాంతిదూతయే ఏచిన వైరుల
కెప్పుడు భయదుడై ఒప్పువాడు

భక్తియుతమైన ఇతని విరక్తిలోన
రక్తి ప్రజలపై అదిదేశభక్తియుతము
భక్తియు విరక్తి యుక్తియు శక్తి గలుగు
బ్రహ్మనాయుడు మంత్రి మా భాగ్యవశత!

పలనాటి సీమలో బ్రహ్మనాయని వ్రాలు
బ్రహ్మ వ్రాసిన వ్రాలు భాతి అగును
పలనాటి సీమలో బ్రహ్మనాయని మాట
కాదనగారాని వేద వాక్కు
పలనాటిసీమలో బ్రహ్మనాయని ఆన
దండపాణికి శిరోధార్య మగును
పలనాటి సీమలో బ్రహ్మనాయని సన్న
ధూర్తుల పాలిటి తోకచుక్క

బ్రహ్మ మంత్రి గలుగు పలనాడె పలనాడు
సీమలందు వన్నె చెందగలిగె;
బ్రహ్మ మంత్రి తోడి బ్రతికిన భాగ్యము
గలుగు మాకు నేడు కాలవశత!"

పరమ వైష్ణవ భక్తుడు బ్రహ్మనాయు
డమల సిద్ధానిధియని పేరందినాడు.
మంత్రియై పలనాటి సీమాంగణమున
దయకు ధర్మమునకుగూడ తానె అనగ!

బ్రహ్మనాయని ఇంటిలో బాదరాజు
ముగురు మలిదేవు లానాటి ప్రొద్దుపూట
అచటి వేగుల వార్తల నరయుచుండ
అరిగె అలరాజు కబురంది అపుడు తాను.

బ్రహ్మన్న:-

"అవునట! సత్యమేనట! మహారతి వేటకుబోవు రాజు వె న్నవిలిన నాగమాంబ కడుదక్షత పర్ణ కుటీరముల్ సృజించి, వనము నందు రాజు శ్రమచేద్పుడ, దగ్గరి ఎంతయేని గౌరవమున జూచెనంట! నవురా యని తేకును మెచ్చులాడగ!

మెచ్చుకొను రాజు, మాటతో మెచ్చుకొనక
ఇచ్చెనట కోరు కొమ్మని నీ ఇచ్ఛ వచ్చి
నట్టి దని పల్కి వరము మహాప్రభుండు;
నాగమాంబకు చిక్కె పుణ్యముల ఫలము!

ఇక పలనాటిరాజ్యరమ ఈ వరమందిన నాగమాంబచే
ఒక దినముంచునేని పాలియున్ మన గౌరవమెల్ల నంతతో
సకలము మారిపోవును; విశాంపతు లెల్లరు మెచ్చుకొన్న మా
అకలుష రాజభక్తి కెదురైనది నాగమ లోకచక్రమై!

ఇది ఒక లేగదా యని సహించితి నోర్చితి నెన్ని చేసినన్
మది నిడనైతి నాగమ అమానుష కృత్యములన్ ప్రభుండనన్
కదలె సమూలమై మదిని గల్గిన ఆసలు రాజుపైన, నా
హృదయము తల్లడిల్లు నిక నీ మలిదేవు భవిష్య మెంచినన్

'బిడ్డలందర నీ చేత బెట్టినాడ
దొడ్డ నాయని బిడ్డవు దొడ్డ గొనవు
పోవు; రాజపుత్రుల నీవె పోవు' మనుచు
అలుగు రాజాజ్ఞ నాకిడి అరిగె దివికి"

అలరాజు :-

"భయపడనేల? రాజును సభాస్థలి యందు 'భవత్ కుతంత్ర సంచయ మిది తేటతెల్లమగు. చాలిక, మాదగు రాజ్యభాగమున్ గయికొని ఏగువార' మన గల్గిన నీ మలిదేవు లంతియో పయి పయి నున్నచో అదె సెబాసగు కత్తికి తుప్పు డుల్లెడిన్"

బాదరాజు :-

లేరు మొనగాండ్రు నిలువున జీరువారు!
నేటి కలరాజు వీరుడై నిలచె నిచట
ఏది నిజ? మేది ధర్మమో? ఎరుగ వీవు
సమయ మెరుగక మాటాడ జరుగదోయి!

అలరాజు:-

ఇదియగు ధర్మ సూత్ర మిదియో నని పల్కుట నోటి మాటమై వదలదు రాజుగారి చెవిపట్టినపీడ; సభాంగణమ్ములో కదలక రాజ్యభాగములు కావలె నంచు వచింపు మన్నచో ఇది సమయమ్ము కాదో? మరి ఇద్ది అధర్మమొ? బ్రహ్మనాయకా?

నిజము నేటికి అలరాజు నిలచినాడు
దమ్ములున్న బాదన! మరి రమ్మనె గద?

ఎవ్వఁడో ఏల? నీకె నన్నెదురు కొనుట
కిచ్చయుండిన రణమున కిచ్చగింతు.

బ్రహ్మన్న:-

అనిన అలరాజు కెదురు మాటాడఁబోవు
బాదరాజున కడ్డమై బ్రహ్మనార్యు
డనియె: సరి సరి! యుద్ధము మనకు మనమె!
నేను వచియింతు నొకమాట దాని వినుడు!

పెద్దలు చెప్పు సుద్దులకు పేరుగదా మన దేశ; మందులో
ఒద్దికమైన సూత్రముల నొక్కటి రెండును జేర్చి పేర్చి స
ద్బుద్ధి నొకింత చూడవలె; పోగొనరించుట ఏల? లాభముల్
వద్దన నేల పొందునకు? బాదన! చూతము సామభేదముల్!

ఇపు డలరాజు చెప్పనదియే మన కాచరణీయ మయ్యెనన్
కపట ధురీణ నాగమయు గల్గిన వేళల రాజు చేరినన్
ఉపనత మొక్కటే మిగులు నూహామునున్ కలుగున్ అభీప్సితా
సఫలత కల్గనేరదు, ప్రశాంతుని రాజును చేరగావలెన్.

ఏను, మలిదేవులును కూడి ఏగి రాజు
నెదుట నిలిచి, ‘ధర్మము భాగమీయు’ డనుచు
ప్రార్థనల సేతు మలరాజ! బాదనార్య!
ఒంటిక్షై ప్రశాంతత నాత డున్నయపుడు.

అని వచించి మల్దేవుల సరయు బ్రహ్మ
నార్యుతో పెదమలిదేవు డనియె నిట్లు:
“పెద్దవారలు మీమాట కెద్ది ఎదురు?
కాన నాగతి ఒనరింపగలము మనము!

సామమ చేతనే గడువజాలిన మేలగు, నట్లు గానిచో
సామము చంకబెట్టి మన స్వామిని నాగమతోడ కత్తిపై
సామొనరించుదాని ఘన సత్కృతి దండముతోడ చేయుచే
నీమము; దాన భేదముల నెంచుచు జాగొనరించు కంటెనున్.

బావన :-

తెలియక పల్కినావని మదీయ పరాక్రమ శక్తినెల్ల నీ
పలుకులు లెక్కసేయక సహిష్ణుడిగా నిను నాదరింతు; నీ
తులువతనమ్ము మానుకొని తోఁవవుర మ్మలరాజ! ఇంక నీ
కిలపయి గింజలున్నవి సుమీ! కలహింపకు బాదరాజుతో!

సరియైన యుద్ధముసేయు సన్నదరిసన్ సంతోషమేగాని, ని
ష్కారయన్ బాలుని వేసి నెత్తురుల ముందాలోచనల్ లేక ఈ
పరుసన్ యుద్ధము చేయవచ్చునను భావంబేర్పడెన్ నా మదిన్,
కరుణింతున్ ప్రథమాపరాధ మికపై కన్పింప కీ కంటికిన్ !

పలుకు పలికిన తుదిజూచు బాదరాజు
కేలకో నేను నీపైన జాలి కలుగు!
'కారుబొల్లని'తో చేయు కదనమందు
చచ్చు 'నవరాలగోడిగ' చావ కున్న?

అలరాజు :-

వారె! వహ్వారె! మెచ్చుకోవలయుగాని
బాదనాయుని తెలివికి బదులు లేదు;
మేకగడ్డము సింహాల 'మీదు' వోలి
కేన మేటికి నిజమాడ కీడుగాలగు !

పలుకన్ రాని మహోగ్రధైర్యబల సంపన్నస్వతేజోమయుం
డలరాజన్ పసిబాలుడంచు తలపోయన్ వృద్ధులై బుద్ధి కో
శలమున్ పోయెనటంచు నెంతుసుమీ! చాలించు నీమాటలన్
కలనన్ గెల్చినబాలు, నీప్రతిభయున్ కార్యబల్లడున్ మించెడున్!

చచ్చిన చింతతో పులుపుచావదు; చేవ నశించిపోయి, జీ
వచ్ఛవమై దినమ్ములును వాసరముల్ గణియించు వగ్గులై
చచ్చిన పోల్కి ఉండ కిటు చండ్రిప యుద్ధము సేయవత్తురే;
వచ్చిన నన్ను తిన్నగ దివమ్మున కంపక ఊరకొందురే?

నీ వొక పోటు మానసిని, నిన్నెదురన్ మరణమ్ము గల్గు యు
ద్ధావని కాలుబాల్లడు జయమ్ముగొనుట సత; మోడెనన్న మా
టే వినరాదు! నేటికె సుమీ అలరాజు కరమ్మునందు దు
ర్భావములంటాడి పిరుడెగు బాదన పంథము లుజ్జగించెడిన్.

వెలమ కులాన పుట్టి ఒక పిరుసిగా పదిమంది మెచ్చినన్
కులుకుచు గౌరవమ్ముగనె కూర్చొన లేకిట బాదరాజుపై
గులుపగ బూనుకొంటి విట క్షత్రియుతో రణకర్మకాండ, మీ
వెలమ మదేభజాతి కిది పిల్లది సింగపు రాజు చూడగన్!

రాదు క్షాత్రమ్ము పేరున రాజుగలుగ;
రాచబిడ్డను పెండ్లాడ రాదుఘనత;
వెలమ కులమున పుట్టిన ఫలముగాగ
గొప్పదనమును చెప్పుకోగూడదు నీకు

[illegible]

బాల :

రారా! యుద్ధము సేయు సిద్ధము[illegible]రా! రా[illegible] తే ల[illegible]
న్నారాధించగ [illegible] యునతో [illegible] సేసి గతి
పోరాముల్ పచియించి, [illegible] నామమున్ ము[illegible]
రారా! [illegible]; [illegible]. సీ[illegible] కే [illegible]

ఏమో తేయని [illegible] వాడెనస [illegible] యము [illegible]ము, నే
నే మాటల్ గణియించ [illegible] పై కెక్కెన్ స్వ[illegible]లమ్ము; నే
నా మోదింప; మహాత్మ [illegible]మ్ము! శర వాలాఘాతమున్ [illegible]మ్ము! నీ
కీ మాటల్ పళియించు ఇంకపయి నీ యూ మాయ దుఃఖింపగన్!

పచ్చని చంద్రభాగ[illegible] [illegible]కొనుము వో మదీయ ఖ
డ్గచ్ఛవిగొన్న నెత్తురులు; కాంతిప్రవాహము బొంచ చూపరుల్
పచ్చని చంద్రభాగవలె పైకెగయన్ అలరాజు వచ్చె జీ
వచ్ఛవమంచు తాననిన వగ్గు శరమ్మన నంచు పల్కగన్.

హరిహరులడ్డమై చనిన ఆగెడు వాడనుగాను నేను, నీ
శిరము ధరాతలానబడి చిందరవందరలై శరీర మం

చరయుగ సీలుతేనిగతి ఆహవభూమిని నిన్ను గూల్చి నే
నరికెద; బ్రాగ్గాసియొక నాయుడనే నికమీద నెప్పుడున్?

అంతరము లేక పేర్లు నీ వడలుచుండ
కత్తి కొరక కండతీసి నిన్ కాలరాచి
నోట మాటయు రాకుండ నురుమనేని
బాదరాజను కానుపో 'భడవ' ననుము!

అని దూకించిన ఘోటకమ్ము కెదురై అలరాజు సంసిద్ధతన్
ఘన గర్జారవమున్ దిక్కెల్లతను సంగాతమ్ముగా నుండు న
ప్పున, నీచోచిత భాషణమ్ము కరవాలాఘాత సంయుక్తమై
యనగా, బాదన కారుబొల్లని విపక్షవ్యూహము మించెన్ వడిన్!

అలరాజు :-

నెలమ తులువను పెంచిన అలుగురాజు
తనయు నొసగిన కృష్ణగంధర్వరాజు
'భడవ' బిరుదము గొనబోవు బాదరాజు
లేకమైనను నాకు నీ కెదురు లేదు.

బాదన :-

'అలరాజున్ తలదీయుకున్న బిరుదశ్లాఘాగాఢ గేవంతుడం
చిలపై నల్వురు పిల్వనేల నను? నేడే నిన్ను ఖండించి నా
పలుకుల్ సత్యము చేతు, నంచు దుమికెన్ బాదన్న కాల్బొల్ల డా
వలిదిక్కై క్రమ్ముగ మొత్తి హేషయిడె గర్వాప్తిన్ ప్రదీపించుచున్

తళుకుమన్నవి కత్తులు దశదిశలను
ఖంగు మని మ్రోసినవిగాని కలుగ దచట
రక్తవర్షము వీరి శౌర్యాగ్నిపైన
దెబ్బ తగిలెనో తప్పెనో తెలియరాదు.

ఇదె నవరాలగోడిగ జయించె! అరే! అది కారుబొల్లడే
గదిమిన దెబ్బతో భువిని కాళులుసాపె! అయారె బాదనా!
ప్రిదిలె సుమీ భవద్ఘన సువీర్యము లీ అలరాజు చేతిలో;
వదలకుమోయి కత్తిపిడి వాటము తప్పిన నోట మన్నగున్.

అడుగులు జారినన్ బ్రతుకు లంతియ నా గతి జారిపోయెడిన్
తడబడబోకుడీ కదన ధర్మము తప్పక దెబ్బ కొట్టుడీ
మడిసిన వీరపుంగవులు మాత్రము పోయెడి స్వర్గభూమిలో
అడుగిడవచ్చు ఆహవ జయాపజయమ్ములు దైవ చిత్తముల్

ఉద్వర్త నోత్క్రమణోజ్వలు కెదురుగా
భంజక భంజళీ భండనమ్ము
ప్రతిరోధ ప్రతిపాది ప్రత్యర్థి కెదురుగా
ప్రతిషేధ ప్రాబల్య ప్రాభవమ్ము
ధిక్కార ప్రోజ్వల దృప్త హేతి కెదురు
ధార్ష్ట్య ధారాళమౌ ధోరితకము
హుంకార మొనరించు హొంతకాని కెదురు
హేవాక పూరిత హేళనమ్ము

ఆశ్రితా స్వాదనా ప్రమేయాశయముగ
నాశ్వికులను జరుగు ఘోరమైన పోరు
ఉద్ధతోద్వేజ నోద్వేల ముభయమహాచు
నడచె అలరాజు బాదన నడుమ నాడు!

గుఱ్ఱములకు నీరు గుడిపెడి వారిచే
కలిగి పెద్దదైన కదనకర్మ
మెఱిగి చంద్రభాగ దరియ వచ్చెను మంత్రి
బ్రహ్మనాయుడపుడు పరువులెత్తి!

"ఆగు మలరాజ! బాదనా ఆగుమయ్యా!
చాలు యుద్ధము; నల్వురీ సంగతివిని
నవ్వి, మిముఁగూర్చి వింతలు గుర్వాకము నె
గుట్టు చక్కగ నేగుడీ కొంపలకును!

మీరు మహాఘనుల్! పగులుమేలము లాడ రణమ్ముసేతు రీ
పోరు పరాయివాని చెవిఁబోయిన నెంతటి ముప్పువచ్చు? మీ
గౌరవ హాసికైన తలగన్ తలపోయరు: యుద్ధకారణం
బేరికి చెప్పినన్ కడుపువేచగ నవ్వరె? బాదనాయకా!

వెంగలు లెవ్వరో పలికి, వెన్కకు తప్పుకొనంగ మీర లు
త్తుంగ తరంగ భంగిమలతో చెలువారెడి చంద్రభాగ యు
ద్ధాంగణమంచు నెన్నుకొని దాని మహోన్నతి కుంగదీయను
త్సంగుల రైతిరే? భళిర! చాలిక కోపము లుజ్జగింపుడీ!

మన పలనాటి సీమ కనుమానము లేదు జనింతురి వీరులే
మొనగల సూరులందరును; ముందల గుర్చ్చగ నేర్చుగాని గ్రి
క్కున పనిచేయ జాలునొక్కో కల్గిన సూరుల గుంపు ? నీవు బా
దస ! అలరాజ నీవు ! త్వరితమ్ము గృహమ్ముల చేర నేగుమీ ! ”

తనకో పరునకో గెలుచుట ?
తనకే తెలియంగరానిదై రణముండన్
ఘనుడను నేనా ? అతడా ?
అను సందియ మా ప్రశువుల నలమెను గేగన్ !

వేగులు :-

ఏము పర దేశములనుండి ఏగుదెంతు
మనుచు వారికి సమ్మోదం బగుట తెలిపి
యుంటి మచ్చట నిన్నాళ్ళు; కంటి మచట
బ్రహ్మనాయనిపై గల భక్తి ప్రజను.

ఆతని పాలనమ్మున ప్రజాళి నిరంతర సౌఖ్యసంకేళికా
ప్రీత తరంగ మానసు లక్షిత హృదంతర శత్రు చేష్టితుల్ ;
సాత్విక విలాసముల్ తమకు తోడ్పడ కాలము పుచ్చుచుందు రా
ర్తతులు సర్వసంపదల రాజిలి మించుచు హాయినొందుచున్

ధన ధాన్యంబుల పాడిసత్వముల శ్రీగాధ స్థిలన్ కాచుచుం
డిన రాజాజ్ఞకు మించి తోడిప్రజ కందేనొక్క చేటున్ ఘటిం
చిన దుష్టుం, డవమానకారి ప్రజకున్ ;శిక్షాస్మృతుల్ ఘోరమా
సని ఎంచన్ పనిలేదు; సల్వ్యంతశన్ హైన్యంబు గా నెంచుటన్!

ఎవని పల్కరించి 'ఏమిసంగతులి?' లన
బ్రహ్మ మంత్రి తండ్రి ప్రజలకెల్ల
ఏమి సంగతు లిట నెల్లరకున్ సుఖ
మంచు పల్కుచుండు రచటిప్రజలు

మతములు లేవు; ధర్మములు మానవతన్ పడిపోవు సూత్రి పా
త్రిత జనసౌఖ్యదోహదము; 'ధారుణిలో నొకరుండ నేను; నా
ఇతర మనుష్య సంతతికి నిండక నే నుపయోగకారినై
బ్రతికిన నాల్గునాళులదె భాగ్యము నా, కని యెంచు నెవ్వడున్.

కన్నమదాసు పెంచుకొన గల్గిన బ్రహ్మన మంత్రి దేశమం
దున్న మతమ్ములన్ కులమహా! మలి దేవులు రాజు లంతియు!
అన్నియు బ్రహ్మనాయకుని ఆనతిపై జరుగున్; సుభిక్షమై
ఉన్నది; కన్నుగట్టిడిసిపో! గురజాలను నేను చూచినన్!

కోశరక్షకు కన్నమదాసు డొకడె;
బ్రహ్మనాయుని కతిస్నై ప్రియబంధునై
సమ్మకమ్మట! తల్లి! విన్నాము మేము;
కన్న సంగతులును మేము విన్న విధియు!

అని వచించిన వేగుల నరసి నాగ
మాంబ, 'నేను వచింతు మహాప్రభువునకు
చను' డని పలికి లోనికి చనియె తాను
కనుల కుత్సిత మీర్ష్యయు కానుపింప!

నాగమ తనదు ఆలోచనా గృహమ్ము
లోన నటునిటు తిరుగు నాలోచనమున
క్రోధమో కసియో మరి కుత్సితమ్మొ
ఫాలభాగాన కన్పడు పరిస్ఫుటముగ

'ఉన్నదచట నొక్క కన్నమదాసు
పదియూనైదుమంది కదలి రిచట
పది నిముసములందు పనిపూర్తి గావించి
తిరిగి ఇటకు రాగ తెల్లవారు.

పోయినవారి జాడ కనబోయినవారును రారు, దీనితో
నా యనుమాన మియ్యది ఘనంబగు; కోశము కొల్లగొట్టిరో?
డాయ భయంబుగల్గిన ఎడన్ తిరుగాడెదరో? మరింక వా
రీ యవకాశమున్ గని గ్రహించి ధనమ్మును పారిపోయిరో!

నాయీ కోశరక్ష నాగమ్మ చేతిలో
ఉండవలెనుగాని ఊరకుక్క
గొంగవాడు ధనము సంగ్రహించిన గాని
మూడులోకములకు పోడు మిగిలి."

కన్నమదాసు :-

పూనిక నాగమాంబ మిముబోలిన సుందరుల పంపెనెట్లు? రా
బోని ధనమ్ముకైన తన పూర్తిబలమ్ముల పంప కిట్టు ల
ధ్వాన చరీపరీక్షల వృథాగతి చోరుల బంపె కన్నమన్!
నేనిటనుండ మీరలిట కేమని వత్తురు గుండె లెన్నరా?

బంగరులున్న కొల్లగొన పట్టుకరండని పంపె మిమ్ము, మీ
బంగరు తల్లి! పాపము! అభాసయినా రిట పిచ్చినాన్న! లీ
బంగరు రేణువుల్ తలకు భారము గావులె ఎత్తుకొండహో!
బంగరుమూట లీ ఇసుక భాగ్యముగా దలపోసియెత్తుడీ!

ఇదిగో కట్టితి నూడిపోవు తలపై నీ మూటలందింపగా
కుదురక బోదిక కాదుకూడదని సంకోచించినన్ మూటతో
కుదురున్ రోగము నేల కూలెదరు మీ గోడెవ్వడున్ చూడడు
న్మద గర్వాన శిరంబువంపక చనన్ నాగమ్మయున్ చూచెదున్

దేవునివంటి బ్రహ్మనను త్రిప్పలుపెట్టుట కేగుదెంచు మీ
కీవిధి గావలెన్; తెలియు నీ పనితోడుత నాగమాంబకున్
భావములో భవిష్యమున పట్టెడి దుర్గతి; ఆమె మంత్రిణీ
జీవిత మెంతకాలము? వచింపుడు నెత్తికి మూట లెక్కడున్.

కన్నమదాసు నాన యని కన్పడువారలకెల్ల చెప్పుచున్
తిన్నగ వెన్కచూడక అదేపనిగా గురజాలవోయి మి
మ్మెన్ని ధనంబు తే బనిచె నెవ్వతె దానికి చెప్పవోయి ఈ
కన్నమ యుండ! దేవుకును కన్నిడ లేదని బ్రహ్మనార్యపై !

అనుచు కన్నమ దాసుండు తనను చూచి
భయముచే నొక్కమాటయు పలుక లేని
చోరుల నదల్చి మాచెర్ల దారి చూపి
పంపె కనువారు నవ్వులన్ పగలబడగ !

నాగమ్మ :-

అడుగకముందె చెప్పవలెనంచు దలంచితి; ఇంతలోననే
అడిగితి రీరు; చెప్పకొన నోనిక నాకును, పాడునిందలున్
బడి ఇటు నోరుమూసికొని పల్కకయున్న, అదే నిజమ్మగా
నడచెడి లోకవర్తన ఘనంబు ప్రమాణము చాలు నియ్యదే!

అంగన లెప్పుడున్ జనులకందరకున్ గన మాతృమూర్తు; లీ
సంగతిలో నిజానిజము చాటెడు వాడొకరుండు లేడు మీ
కుం గన నేను, నాగమను కుత్సితురాలనొ? ప్రేమమూర్తినో?
దొంగలుపోయి బ్రహ్మనను దోచిన, నాగమ చేయియుండు నే?

మీ రెరుంగుదు రెప్పుడు మీ సమక్ష
మందు వారికి తగుసౌఖ్య మమరె ననుచు
పొంగిపోదును గాని నే కుంగినాను
వారికగు సౌఖ్యములచూచి వసట చెంది

వచ్చు సంక్రాంతి వేడ్కల వారి బిల్వ
మంచు నే చెప్ప గుర్తు మహాప్రభువులకు:
వారి కోశమ్ము దొంగల పరము చేయ
పూనుకొన్నానుగా ఇదె ముదముకాదె!

ఏను తలంచుచుంటి ఇది ఎల్లయు మీ కరుణా రసార్ద్రితో
ద్యాన వనమ్మునన్ పెరుగు దాయలపైన కృపారసమ్ము కా
కీ నయగారిమాటలు లయించునె రాజుల కిట్లు; చాలు నీ
మానము వోవునట్లు గల మంత్రిణి జీవితమింక నాకునున్

నలగామరాజు :-

నాగమ! చాలు నీ మనము నా కెరుగందగు; ఈ ప్రవాదముల్
తేగల లాభనష్టముల తెల్ప వచించితి అంతెగాని నీ
కేగతి గల్గు దొంగలను నేర్పడ బంపుట? కింకపైన ఈ
యాగడముల్ ప్రవాదములనైన సహింపము చాట బంపుమా

కప్పు కప్పిరి లోచలి తెప్పరిలక
అష్టపదులను పాడెడు అయ్యవారు
దూరదూరాల తోడుగా 'హరి! హరి'
కేక వినబడు సంక్రాంతిరాక తెలియు!

'సంకురుమయ్య వచ్చె' నని చంకలు దీయని వేగుజామునన్
గొంకక భర్తపజ్జ విడి కోడలు వాకిలి శుద్ధి జేసి ని
శ్శంక మహాకళాకృతుల చాటుచు ముగ్గులు వెట్టు వేళ ఆ
వంకకు చూచి లొట్టలిడు భాగ్యము భర్తకుగల్గు నేటికిన్.

'సంకురాతిరి పండుగ సంబరాల
గోనెడైనను ధాన్యము కూడబెట్ట
వలయు' ననుకొని ప్రాజీర చలికి కప్పి
వెచ్చ నూర్చుచు పడుకొనె బిచ్చగాడు!

భోగిమంటలతో పొద్దుపొడుచుదాక
గోలగోలగ పిల్లలు గుములుగూడి
తెలుగునేలకు చలిలేని దిటవుగూర్చు
భావిపౌరులుగా నెంచ భాసిలుదురు!

'గొబ్బి'ని సృష్టిసేసి తమిఁగొల్చి పలారము పంచువేళ త
బ్బిబ్బయి చుట్టుముట్టుకొను పిల్లల చేతుల నింత బెట్టి, 'అ
బ్బబ్బ! ఇదేమిరా వదల వంతయు మెక్కెడ!' వంచు తమ్మునిన్
జబ్బను పట్టినెట్టి అటసర్దు తెలుంగుల బిడ్డ భవ్యమున్
గుమ్మడికాయచెంబు తలకున్ తగునందము గూర్ప, చేతి తా
ళమ్ములు, కాలియందెల విలాసములున్, మెయి కావిబట్టలున్
నెమ్మొగమందు సందముగ నిల్పెనగీతలు, దాసు వీధిలో
కమ్మని గొంతుతో, శృతులు గల్గిన తంబురతోడ వచ్చెడున్.
వాకిట నిల్చి రాగ లయ వాక్కృతి కీర్తన సేయు దాసుపై
చేకురు పేర్మి గాంచది; వచించును వచ్చిన కొర్ర్తె యల్లు డా
వాకిట ముగ్గువెట్టు తన భార్య వినంగ 'చలేమి లేదయా?
చీకటి వేకముందె ఇట చేరితి వెంతయు తెంపు చేయుచున్'!

"హరిలోరంగ! హరి" యం చనిన దాసు
దిక్కు చురచుర చూచుచు! 'తెచ్చి నివుడె
ఆగు' మనుచు 'తేవేమెపిల్లా!' యటంచు
అరచు నత్తమ్మ నోటికి వెరచు దాసు!

భట్రాజు:-

జయతు మలిదేవ! నలగామ సార్వభౌము
డఖిల బంధుసమేతుడై అలరుచుండ
జరుప సంక్రాంతి వేడ్క నిశ్చయము చేస
అందుకై పంపె నన్ను ఆహ్వాన రతిని.

మలిదేవప్రభు పాలికిన్ చని సభన్ మా మాటగా వారితో
తెలుపంగా వలెనంచు నిట్లనిరి, 'రాదే కాలపున్ మార్పుపై
గల ద్వేషమ్ములుమాని మాకడకు సంక్రాంతిన్ మహాక్రాంతిగా
సలుపన్ రా మిము నెంతు,బ్రహ్మనకు ఈసత్కారముల్ చెల్లెడిన్'

అపుడు మలిదేవ భూపతి యాననమున
చిన్నగవు గర్వరేఖతో చిందులాడ
మంత్రి బ్రహ్మన దిక్కుగా మరలినాడు;
ఆ మహామాత్యు కనుచూపు కర్థమేమొ?
"రాయబారి! యథోచిత రాజసములు
వారి ఆహ్వాన మంది మే మరుగు దెంతు"
మని వచింపుము, పొమ్మ మా అన్నగారి
కనుచు, సింహాసనము వీడి అరిగె రాజు.

నిమ్మకాయలు మీసాల నిలువబెట్టు
ఘోర గంభీరమైన ఆకార మొకడు
తనదు పొట్టేలు కొమ్ముల తడవి దువ్వి
మెలిచి మీసాల తోడగొట్టి నిలచినాడు.

గురజాల రైతు:-

కిర్రు చెప్పులు తలపాగ బుర్రమీస
లెర్ర గుడ్డల రైతుకు చుర్రుమనెను;
"గొర్రుపందెము నాది నీ గొర్రె కెదురు
గొర్రె గొనముందువా నను గొర్రుగాసి!"

పలనాటి రైతు:-

మామగారూ! పోటేలిది మంచిదగుట
మూడువందల కడిగిన వాడి కీయ
ఏదో పందెముగాచితి వీవె గోనుము
డబ్బు గురజాలరైతుకు తక్కువగునె?

'గెలుపు గురజాల' దని, వంద కలిపె నొకడు;
కాదు పలనాటి దని, వంద కలిపె నొకడు;
ఘోర యుద్ధాన పలనాటి గొఱ్ఱె బార
గెలిచి, గురజాలరైతులు కులికినారు.

నాగమాంబలేచి ఆగతులను గాంచి
"వ్యర్థ యుద్ధమేల? వాదులేల?
పందెముండుగాగ పలనాడె కోడిపై
భయములేదు మాకె జయము కలుగు.

'దమ్ము' లున్నచో కోడి పందెమ్ములోన
రాజ్యభాగములుంచి పరాజితులకు
ఏడు లేడును రాజ్యమ్ము వీడిపోవ
కలుగ మా కోడి కత్తిని కట్టు" ననెను.

మలిదేవభూపతి:-

'దమ్ములు' గుండెకాయలును దర్పోద; వంతియుగాని, నీదు వా
క్యమ్ముల కూతమున్న నలగామ మహాప్రభుడుండు నేని? నా

గమ్మ! ఇదే వచింతు ఇటుగల్గు ప్రజాళి వినంగ; రాజ్య భా
గమ్మును చెన్ననాసపయి కాచెద పందెము; కత్తిగట్టుమీ!

అనిన మలిదేవ భూపతి కన్ను తగిలి
పలుకఁబోయిన బ్రహ్మన్న పలుకనీక
అన్నదమ్ముల ఘన నిశ్చయార్థకముగ
కోడిపుంజుల యుద్ధంపు క్రీడ జరిగె!

"గురజాల కోడితో కొట్లాటరా ఇది
పలనాటి కోడికి పట్టునీరు!"
'బ్రహ్మన్న కోడిరా బల్ దిట్ట నిజముగా
ఎగరొవ్వ పలనాటి దేమిగెలుచు?'
"కాకార్కరో కోయన్న కోడి గుర్జాలది
పలనాటి దా కూత పరువులెత్తు!"
'తెక్కలల్లార్చెరా టెక్కుతో గురజాల
మార్చరా దీనికి మంచికత్తి'

అనుచు అరచుచు పరచుచు అచట నున్న
పందెగాండ్రెల్ల కనుమ సంబరములోన
పందెములగాయు, వారికై ప్రాణములను
లెక్కసేయక పోరెడి కుక్కుటములు.

ఆ తరువాయిగాథ మనకందరకున్ తెలియున్ విషమ్ముపై
ఘాతకు ప్రాణసంచయము పోయిన కోడికి హాయికలె; దు

ర్నీతికి లొంగి బ్రహ్మన అనేకగతుల్ గని పీడ తీసి సం
ప్రీతి ప్రజల్ తనన్ గొలిచి వెంటపడన్ చనె దూర దేశముల్.

భక్తిశీలుడు శీలము బ్రహ్మనార్యు
డతని రాజును తోడ్కొని అరిగినాడు
తెలిసి చేసిన ద్రోహము పిలిచి చేసి
మోసగించిన నాగమ మోదమందె.

బ్రహ్మనాయుడు రాజుతో ప్రజలతో —
గోసమృద్ధితో గురజాల పొలిమేర దాటి
పోయి, ఒకరాజు దయవల్ల పొందినాడు
రాజమలిదేవు మందాడి రాణ చెలగు.

అలగాచువారు లాదరా బాదరా
పరువులెత్తి వచ్చి బ్రహ్మమంత్రి
తోడ నిట్లు పలుకదొడగిరి వారల
నాయకుండు లంకబోయకలడు.

బోయలు :–

నాయకురాలు చెంచులకు నాయకుడై బలిసీని నేదియో
మాయమొనర్చి పంపినది; మాపయి యుద్ధముచేసి గోవులన్
బోయల వైభవమ్ముల సమూలముగా నశియింపచేయు తా
రాయతమైరి; మేము భవదాజ్ఞకు వేచితి మింక మీాదటన్.

అంతరముల్ గ్రహింపక ఫలాఫలముల్ గణియింప కిట్లు ని
శ్చింత వసించుమమ్ము తమ చెట్ట ప్రవర్తన డాయువచ్చు ఈ
కంతిరి పంతగాండ్రు చెడుకాలము దాపురమయ్యె; కాన అ
భ్యంతరమానతీక భవదాజ్ఞ నొసంగవె యుద్ధకర్మకున్.

ఆడినమాట తప్పని మహాత్ముడ వీవు, సమస్త రాజ్యమున్
వీడి పరాయి దేశముల వేసరుచుంటివి; నేటి కిట్లు మం
దాడిని కాలునిల్ప, తమదాడుల పంపెడి నాగమాంబ! మా
పోడిమిచూపి చెండెదము; పొమ్మనవే మము బ్రహ్మనాయకా!

అనుచు పలికి వార లాజ్ఞార్థులై నిల్వ
వెంక జోదు పిలిచి వీపు నిమిరి
'ఆత్మ రక్షణార్థ మగు పోరు ధర్మము
కాన ననుమతింతు' ననియె మంత్రి

లంకన :-

ఆణిపూస రావె! అలివేణి రాగదే!
గంగి గోవరావె! కపిలరావె!
అనుచు ఆల పిలిచె అప్పుడు లంకన్న
పేరుపేరుతోడ ప్రేమమీర!

పిలుపు లంకన నోటితో పిలువగానె
గోవులన్నియు చుట్టును గుములుగూడి
వెంకజోదును కొమ్ముల ప్రేమమీర
నిమిరె; అదిగని అతనికి చెమరె కనులు!

ఆలనన్నిట నొకచోట అమరచేసి
కట్టుగొయ్యల త్రాళ్ళతో కట్టుచున్న

లంకనను డాసి బోయలు శంకతోడ
తమకు తామె మాట్లాడిరి తమక మొప్ప!

బోయలు :-

ఉంకువ కాదు గోగణము నూరక నాగమ కిచ్చుటన్న, ఈ
లంకన ఆలకాపరి విలాసముగా ఎపుడాడు కత్తులన్,
కొంకడు యుద్ధమన్న, ఇటు గొంగలు చెంచులు వచ్చిరన్నచో
జంకునె? యుద్ధభూమి తన శౌర్యము చూపక ఊరకుండునే!

నాగమాంబమాట నమ్మకం బగునంచు
రాజ్యమేలు ఆశ రగిలె కాక!
వట్టివాడు కాక, పీఖుల పల్నీడు
వెంకజోదు కెదురు వెడలు నొక్కొ?

వచ్చెడువారు చెంచులు, నివర్తనముండదు వారి కేరికిన్
చచ్చినవారి క్రిందజమ; చాలికపో! మన వెంకజోదు కా
ర్చిచ్చుసుమీ! ఇతం డరుగ చిన్నతనమ్మగు చెంచువారిపై
పిచ్చుకపై మహాస్త్ర మతివేలము పో మన మిందరుండగన్!

పుల్లాల పోతన్న, బూరుగ చెంచన్న,
కొరవి రామనబోయ, కొండబోయ
కన్న మేకల చెన్న, కాటి బోయుండును
పింఛము సింగన్న, పిన్నబోయ

కోడేటి రామన్న, దోరబోయంకును
తిరువీధి గంగన్న, దిండెబోయ
నిలగాళ్ళ నిమ్మన్న, నిడద బోయండును
గూబ రామనబోయ, గుండెబోయ

మరియు, మడగాళ్ళ మాచన్న, మల్లె బోయ,
జాలె బోయంకును, పరిగల మాలెబోయ
లింత మందిమి మనముండ, ఏగనేల
యుద్ధ భూమికి లంకన్న యోధుడిపుడు.

అనేడువారి చూచి అర్థమై లంకన్న
నవ్వి పలికె, "సరియ! నాదు మిత్రు
లింతమంది వీరు లిచ్చట నుండగా
అరుగనేల నాకు? ఆలగాతు!"

బోయలు :-

మేము మహోగ్రయుద్ధముల మించిన వారల మింతమంది ము
న్నాము గదా! భవద్ఘన ఘనారత శౌర్యము లేల చూపని నం
చేము వచించినన్ వినక ఏగిరి బ్రహ్మన తమ్ములైన తం
భీముడు వీరగాముడును భీమపరాక్రమ మండితోగ్రులై

అరి భయంకరుడైన ముత్యాల మల్లు
డాహవమ్మున చెంచుల ఆగ్రహమున

వరుసవచ్చిన శిరముల నరకి నరకి
స్వర్గ మేగె హతాత్ముగా బాణహతిని.

పోయె యుద్ధమందు ముత్యాల మల్లను
కబురు చెవిని పడిన, కత్తి దూసి
చెంచునాయకులను చీల్చుచు పాపమ్మ
ప్రాణములను నాథువజ్జ విడిచె!

చెంచు నాయకులను పింఛము సింగన్న
చంపి చంపి తాను స్వర్గమేగె;
పోరు చేసి చేసి పుల్లాల పోతన్న
అరులతోడ తాను అరిగె దివికి.

అనుమాటల్ విని కన్ను లెఱ్ఱవడ అల్లల్లాడ భ్రూరేఖలున్
కనుదోయిన్ ప్రసరింప అగ్నికణముల్, గంభీరుడౌ వీర లం
కన తానే రణభూమి కేగి అరులన్ ఖండింప ఉద్యుక్తుడై
కవచమ్మున్ చలదోష్ఠ సంభ్రమ మహాకారంబు శౌర్యంబుగన్.

ఒడలిపై గంధమ్ము, విడువని కీర్తికై
కోరి పూయించిన గుర్తుగాగ;
నొసటిపై తిరుమణి, కసిబూని చెంచుల
కాల్చెడి మూడవకన్ను వోలె
మెడలోన చెంగల్వ, గడిదేరి చెంచుల
ప్రేవుల హారాల రీతి గలుగ,

డాకాల అందియు, తన నెదిరించెడి
వీరులే లేరను విధముతోప

పట్టుధోవతి మొలపైన చుట్టి కట్టి
వీపు అమ్ముల పొది, చేత విల్లుపూని
తీవి లంకన అపరగాండీవి కరణి
యుద్ధభూమికి పోయె మహోద్ధృతముగ.

'ఆలకై పోరి, తుదకు ప్రాణాల కోలుపు
వెన్నుచూపె పల్నే'డని వినెనురాజు;
'ఆలకై పోరి, తుదకు ప్రాణాలు విడిచి
వెంకజో దేగ దివి' కని వినెను మంత్రి.

అలరాజు :-

ఏరు వడిన్ గ్రమించు ఇట ఈగతి పెల్లువలై, పోటేలుపై
పారదికన్ చనన్ కదవె బాలక! మేషపి; కింకపైన నా
దారిన నేను పోయెదను దాటెడి గోడిగ ఒక్కదూకులో
పోరున ‘కారుబొల్లని’కి పోటిసుమీ ‘సవరాలు’ జన్మకున్.

బాలుడు :-

అని, అలరాజు ప్రేమ తన అశ్వము తట్టెన, ఘోటకమ్ము చి
వ్వున తలనెత్తె, పైకెగిరె బొమ్మ మొగమ్మున; బాలచంద్రు డం
తన గని బాదరాడ్వృతిమ తళ్కున కన్నులు, “నీది గుఱ్ఱ మీ
ఇనుమడి పాఱునేటిని గ్రమించ పోటేలును దీసి గెల్చునా ?

కాల్వ కీ గట్టునుండి ఆ గట్టు దాక
కాలి తడిగాక ఎది దూకగలదో, దాని
కరణ మీవలె తనగల ఆభరణము
కిడియు మన వాహనమ్ముల కేరుపరతు.”

అనిన, అలరాజు, ‘సరి’ అనె; వెనుకకేగి
పరుగుతో వచ్చి లంఘించె వాహనములు
బాలు పొట్టేలు గెల్చెను, కాలితడిని
ఓడె అలగాజు సవరాల గోడిగమ్ము

పందెపుమాట చొప్పునను బాలుని కీచు అలంకృతుల్ కొనం "దండము పోవుగాన అవి అన్నియు నీ నవరాలకుంచి, నే కొందును బాదరాద్రప్పతిమ, గుర్రగు గెల్చిన పందెమిట్లు, నే నుందును పోయిర"మ్మనుచు ఉజ్జ్వలుడై చనె బాలుడింటికిన్.

నాడు మాచర్లలో సంధి మాటలాడ
కొలువు నలగామరాజు గీల్కొలిపి నాడు;
బ్రహ్మనామాత్యు పంపున రాయబారి
నిలిచె అలరాజు; నలగాము కొలువులోన!

అలరాజు :-

నన్ను మలిదేవ భూపతి మన్ననమున
బ్రహ్మనార్యునిచే చెప్పి పంపినాడు,
నిలచి నలగాము నెదురుగా నిండుకొలువు
పలుకుచున్నాడ బ్రహ్మన్న పలికి నటుల!

'నాడు, ప్రజాసమక్షమున నా గురజాలను మీ పరమ్ముగా
పీడి, పరాయి దేశముల వేసరి, కుక్కుట యుద్ధమందు ము
న్నాడిన మాటకై గడిపినా మరు దెంతుము నేడు, నేటికా
ఏడులు ఏడునున్ గడువ ఎప్పటి పోలె గ్రహింప రాజ్యమున్
అనుకొనినట్లు పందెమున అప్పటినుండియు నేటిదాకనున్
వెసకకురాము; రాజ్యమును వేడము; పందెములోని మాటకై

పనివినినాము; ధర్మమగు భాగము మాకిడ మాడి, నేడు మీ
అనుమతిగోరి నిల్తుము మహాప్రభు! శ్రీ నలగామ రాణ్మణీ!'

అని వచియించి కూర్చొనిన అల్లుని గాంచి, మరల్చి దృష్టి, చెం
తసగని నాగమాంబను, తథాగతి సభ్యులవంక చూచి, ఆ
సనమున రాజకేళి విశదమ్ముగు రీతిని మేను వాల్చి, పై
కని, అట దృష్టి నిల్పి, నలగాముడు పల్కెడి రాయబారితోన్,

నలగామరాజు :-

భాగము నీయగోరి నినుపంపిరటో! మన పందెమందునన్
భాగములోని సంపదలపాటుగ నీవలె సంతెగాని, ఆ
భాగము నేల మాత్రమిడ బాగగునా? సరె! మేము మాత్ర మా
భాగముత్రిప్పి మీ కిడిన బాగగునా ధనధాన్య వృద్ధితో?

నాయకురాలు :-

అను నలగాము మాటలకు నష్టము వచ్చుచు నాగమాంబ తా
ననె; మలిదేవ భూపతుల కాడినమాటల కల్ల సేత లే
దనయము బ్రహ్మనాయుని ప్రయత్నము లేనిమి! రాజరాజ! మీ
రనఘులు! ద్రోహబుద్ధులు కుమార్గులు కారది ఎంచి చూడరే

తమ్ములమీది ప్రేమమున ధర్మమధర్మమువీడి భాగమున్
కొమ్మనినారు గాని ఇటు కొంపల కగ్గి రగుల్చు పూజ్యుడీ
బొమ్మన మంత్రి సందుకొన, పూజ్యత గూడ నశించె మీకు;మీ
తమ్ముల రాజ్యభాగమున ధర్మమధర్మము నేర్పరింపుడీ!

ఒకరాజు గణియించి ఒకరాజు పాలింప
డంతయు ఒక్కడే అలుగురాజు
వయసున పెద్దయై వలనగు భాగమం
చన నలగాముడే అగ్రజుండు;
ఇచ్చి పుచ్చుకొనుట మెచ్చుకో తగదన్న
జూదగాండ్రను నమ్మజూతురొక్కొ
పందెంపు మాటపై నుందము మన మన్న
ధనధాన్యములతోడ తరలినారు

మాట నిలుపలేని మలిదేవుకన్నను
నాల్కలేనివాడు నరసరాజు
కొలుచు భక్తితోడ కూరిమి సోదరు
రాజ్యమడుగ నతడు రాక యున్నె ?

అన్నయు తమ్ములున్ కలిసి హాయిగ రాజ్యము సేయుచుండ బ్రహ్మన్నకు కన్నుగుట్టి చెడుమాటల ఈ మలిదేవు వంపినన్ అన్నకు బుద్ధిపుట్టి ఇదె నంతియు భాగము - కాక మీకు వే రున్నదె రాజ్యభాగము నియుక్తుడు అగ్రజుడుండి ఉండగన్ ?

అలరాజు :-

రాజు నలగాము డుండగా రా పనేమి
నాగమాంబకు ? సంధి తా నడుపు నొక్కొ
సర్వనాశమ్ము గావించు చంద మెరుగు
సంధికై పాటుపడు నొక్కొ చపలచిత్త !

ఇంతటి రాజు గల్గ ధర నేలుట కీగతి కాళ్ళు సాపి ని
శ్చింతగ దేనిఁన్ సరకుసేయక దుష్టత పేరుగొన్న ఈ
ఇంతికి రాచకార్యముల నిచ్చి సుఖమ్ముగ నిద్రపోవ సా
మంతముకాదు, దీని అవమానము రాజునదా? ప్రజాళిదా?

సంధి రుచించునా తమకు చావు సమీపము గాగ? నాడు దు
ర్గంధము లెత్తి నెత్తిపయి గ్రద్దలు పారిననాడు, పోవు సం
బంధము నాగమాంబకు అపాత్రి కిరీటము; వెన్క నెవ్వఁడో
అంధుడు గుడ్ల గూబను సహాయముగా గొని గోతఁగాలెడిన్.

నాలుక లేని వారిపయి నాయకురాలి కుతంత్రి మేర్పడెన
చాలిక సంధియేల? కొన చాలిన సర్వము యుద్ధమందు రా
జాలును శాంతి సౌఖ్యములు సాత్త్విక దుర్దశ రాజకక్షపై పో
జాలును పో వృథాయగు నె సర్వము నాయకురాలి తంత్రముల్

నాగమ కన్ను లెఱ్ఱ సయిఁన్, నలగాముడు జేవురించిఁన్
పోగలవాడ కాను; చెడు బుద్ధుల నల్వురముందు తెల్పకే;
దాగుడుమూతలేల? ఇది ధర్మము; సంధికి రాయబారినై
ఈగతి వల్కెబో నిచట నే నొక పౌరుని రీతి వల్కెదన్.

సర్వనాశమ్ము చేసేత సలుప నున్న
నాగమాంబను పాటింప నాడెవానె?
సర్వజగతికి సేమమ్ము శాంతిగోరు
బ్రహ్మనామాత్యు పాటింప పాడిగాదె?

బ్రహ్మన్న మాటలు పాటించుచో రాజు
పలనాడు రెండుగా పగులనేల?
బ్రహ్మన్న మాటలు పాటించుచో రాజు
కుక్కుట సమరాల గోల యేల ?
బ్రహ్మన్న మాటలు పాటించుచో రాజు
మందాడి లంకన్న మరణమేల ?
బ్రహ్మన్న మాటలు పాటించుచో రాజు
సంధిలో నాగమ్మ రంధిఏల ?

మొదటి నుండియు నలగాము ముందు నడపు
నాగమాంబకు తెలియదో నాశనమ్ము;
కోరి, కావలెనని చేయగూడుచున్న
రక్కసియ కాదె నాయకురాలు నేడు!

తరుణము మించిపోయిన వ్యధాయగు, పైనగు కార్యమెల్ల; భూవర! విను! నాగమాంబయు సభాసదులున్ వినుడీ! మహా విపత్తర సమయమ్మునన్ రణముకావలెనంటయె వాంఛనీయమో అరసి నిజమ్ము భాగమిడి ఆపుట యుద్ధము మేలో ఎంచుడీ!

అని పలికి మేఘ గంభీర నినద తుల్య
వాగ్ఝరీ ఘోష అలరాయబారి సభను
నింపి నిశ్చేష్టితుల చేసి నిముసమాగి
మరల సిట్లన దొడగె అమందగతిని.

కనపడదు సంధికై సుముఖత్వ మిపుడు
రాజు నలగాము మొగమున; రాజ్యలోభ
మినుమడించిన సంధి కావించు టెట్లు?
కట్ట తెగనున్న చెఱువున కంతలేల?

రాగల యుద్ధమం దత్తి పరాక్రమమున్ ప్రకటించి, పూర్తి భూ
భాగము తీసికోతగిన భండన పండితులుండ ఏల ఈ
భాగము కోరి సంధియు సభాసదులార! వచింతు నేఁటికిన్
నాగమ పేరు మీద పలనాటికి నాశము కల్గబోయెడిన్.

చెప్పితి నన్న బ్రహ్మన వచింపగ చెప్పిన మాటలన్నియున్
చెప్పిరి నాగమాంబ చెడు చెష్టమున్ విన కొల్వు మొత్తమే
తప్పను మాయెడన్ గలుగ; దాతని నిందు సభాంగణమ్ములో
చెప్పితి రెండుసారు లిక సిద్ధము చేయుడి యుద్ధకర్మకన్.

అలరాజీ గతి పల్కి కోపమున పో నాయత్త మౌచుండగా
నలగాముం డొకపూట ఆగుమని సన్మానించె; 'చాలింక కా
వలె సన్మానము సంధి ఐనది గదా! బ్రహ్మన్న సంకల్ప మీ
అలరాజొక్కనివల్ల పూర్తియగు నీ ఆనందమే చాలదే!'

అని కోపమున పోయె అలరాజు వేగ
ఘన రాజసములోని గర్వము కదల;
విడిచె ఆ సభయెల్ల వేడి నిట్టూర్పు
నడచె లోనికి చింత నలగామ రాజు;

నరసరాజును సన్న నాగమ్మ పిలిచ
కరకు చూపుల చెవిగరచె నేమేమొ ?

రాజులిద్దరు వచ్చి గుఱ్ఱాలమీద
చెర్లగుడిపాడులో బస చేసినారు
మరు దినమ్మున ఒక రాజు మరణమొందె
అన్న వార్తను విని గుంపులైరి ప్రజలు.

'ఎవరయ్యా! ఇత డేమిటన్ మరణమయ్యెన్? కారణమ్మేల?' నం
చెవరో ఎవ్వరినో స్పృశించ నతడున్ చే ఎత్తి చూపించి; 'నీ
వెవరయ్యా! అలరాజు నే ఎరుగవా? ఈ సంధికై రాగ సం
భవమయ్యెన్ మరణమ్ము ఘోరవిషమున్ మామయ్య
తిన్పింపగన్!'

'ఎవరూ? నర్స మహీపతే! తుదకు తా నేచంపెనా అల్లునిన్!
అపురా కాలము! పేరమాంబగతి ఏమౌనింక? హల్గాము ః
అవిధానాకృతి ఏల తాల్చెడిసి ? కాలాసన్నపున్ చిన్నయా ?
చెవిలో దూరిన నాగమాంబ మరియున్ చేయింప దేదౌష్ట్యముల్

పాపము తల్లిగారసలు పంపను నే నని అన్నదంట. ఈ
పాపుల బుద్ధి మార్చుటకు బ్రహ్మన పంపిన రాయబారిపై
కోపము వచ్చినన్ తనదు కూతురు తాళిని తానె త్రెంచుటా?
పాపము మూటగట్టుదురు, బ్రహ్మన, నర్సన, నాగమాంబయున్.

పెండ్లినాటికి చిన్నది పేరమాంబ
కాపురానికి వచ్చిన మాపులోనె
అరిగె అలరాజు గురిజాల కా దినమ్మ
కడచె ఏడేండ్లు, పేరమ్మ గడచె నితను.

"అరిగె అలరాజు దివికి విషాన్న మహిమ"
కాకి కబురులు దేశాల పాకిపోయె;
ఘోరమగు వార్త విన్నట్టి పేరమాంబ
మిన్ను విరిగిన గతి కూలి మన్ను గఱచె.

♦ ♦ ♦

పేరమాంబ భర్త పే రుచ్చరించుచు
నిండు నీళ్ళకుండ నెత్తి కెత్తి
నాటి కొలువులోన నలగాము నెదురుగా
నడచి నిలిచి పలికె నాలి తెలియ.

కనులు వాయ నేడ్చి కలుషాత్ము జనకుపై
కలుగు కోపమెల్ల కానబడగ
ఎట్టి సెరల నిల్చి ఎదిరిన పేరమ్మ
మూర్తిగొలిపె సభకు పూర్తి భయము.

తండ్రివైనను కూతురు తాళి తెంచ
రాజువైనను చేయించు రాక్షసముల
నిన్ను మన్నన పిలువనే నున్నతముగ
కాన నా పల్కులో నలగామ! వినుమ!

అలనాఁడీ పదిమంది పెద్దలు కనన్ ఆ బాలగోపాలమున్
పలనాటన్ ముదమందనా కతనితో బ్రహ్మాండమౌ చెన్న పెం
డిలి కావించితి వీ నగల్ పసుపులున్ తీయింతు వీ నాథ, నా
అలరాజున్ బలిచేసి రాజ్యమునకై ఆడింతు నాగమ్మకున్.

నాగమ గొప్పరాలు తన నాయకసంకొనసాగనెంచ ఈ
ఆగడముల్ పదారులగు నైనను లెక్కనొనర్పదామె, నీ
కే గతి బుద్ధిలేక ఒనరించెద నాఁడది చెప్పు చేతలన్
భోగికి మోహదృష్టియును బుద్ధియు నుండవు సిగ్గువమ్ముగన్.

రాజుల కోర్కె సంధికి పరాయిల కొల్వున నిల్వ వాని ని
ర్వ్యాజముగా వధింపతగునా? పయిమోసముచేత? యోధులై
రాజన మొప్ప యుద్ధమున రక్తపు టేరులు పారచేయు నీ
రాజనమిత్రిగాని; తను రాక్షస కృత్యము మెచ్చుకొందురే?

ధర్మ మధర్మమున్ విడిచి తమ్ముల రాజ్యము మ్రింగియున్న దు
ష్కర్ముఁడు రాజపీఠమున కల్గిన కావలె ధర్మమంచు నే
నర్మిలి మ్రొక్కినన్ కలుగునా ఫలితమ్ము? కుతంత్రిభూమిలో
ధర్మము రాజుదా? జనకుదా? పితృదోషియు? రాజదోషియా?

కావలెనంచు చేసిన అకర్మకు ధర్మపు తోడులేల? దు
ర్భావ యథావిహారముల బంధువులున్ ప్రజలన్న మాట లే
దే విధినైన రాజ్యమొకడే తమ ధ్యేయము, దుష్టచిత్తు కా
ర్యావసరోస్త్రులున్ కలుగు రాసిట వానికి నాలి తెల్పెదన్.

దుష్టుడ వీవు రాజ్యముల దోచగ సాయము నాగమాంబ మీ
క్లిష్టములేని ప్రాణి ధర ఏగతి నిల్చెడి; అల్లు చంపి సం
తుష్టుడవైతివా? పసుపుతోరణముల్ తగిలించుకొమ్ము నా
కాష్ఠము మీద పుత్రికను కన్న మమత్వము తేట తెల్లమా!

భారతనారి ధర్మమిది భర్తను వీడక ఉంట; దాని నే
కోరి చరింతు స్వర్గమున కూడెద నాథుని; దుష్టచిత్తు లీ
ఘోర దురంతకారకుల కోరిక తీరిన ధర్మదేవతా
కారము భారతావనిని కాల్చు సుమీ పలనాటి నాందితో"

అని పలికి పేరమాంబ హృదంతరమున
దాచుకొన్నట్టి శోక భాండమ్ము తోన
పగులసడచెను సభలోన వ్రక్కలుగను
నెత్తిపై పసుపుకుంకుమ నీళ్ళకుండ!

గిరుకున వెన్నుచూపి అరిగెన్ పతిదేవుని మృత్యుశయ్య సం
బరమున కౌగిలించి తన స్వర్గము స్వర్గములోన చెందగా
తరుణి హృదంతరాళమున తెప్పము తెప్పము నాటు; నేటికిన్
మరువగరాని పీడకల మాదిరిగా దిన మింత కాలమున్.

బాలచంద్రు డాది పలువురు కుఱ్ఱలు
బొంగరముల ఆట పొంగిపోయి
కేకలన్ పరువుల [illegible]కుచు త్రుళ్ళుచు
వీర మేడపి నొక వీధిలోన

ఆటలాడుచుండ అచట గుములు కూడి
ప్రజలు, వారిలోన బాలుపైన
అధిక మన్ననమున్న ఆనందమున కూక
లిడుచు నుండిరి; బాలు డినుమడింప.

బాలచంద్రు ఆట ప్రతిభాతి చతురమై
ఉన్న అతని ఆట నెన్నుకొనుచు
మగువ లతని ఆట మదిలోన మెచ్చుచు
నిలిచిరచట, బరువునీళ్ళతోడ.

త్రాడు చుట్టి, జబ్బ తాటించి వదలిన
బాలచంద్రుని చేతి పట్టు జారి
బొంగరమ్ము, మ్రోత భోరుమం చన్నమ్మ
కాలిలోన నాటె; కడవ కూలె!

అన్నమ్మ :-

మంచివారికే కలుగును మరణమెపుడు
దుష్టచిత్తులన భయముతోచునేమొ!
బ్రహ్మ వారికి నూరేండ్లు ప్రాణమిచ్చు
వీర నాకము నోచునే పీఢికుక్క?

నెత్తురు వారలై తనువు నిల్వగ నోపిక లేక నేను నే
చత్తును; బేల చంపగల శౌర్యము దక్కె; పరాయి చేతిలో
పెత్తనమున్న నీవు తిను బిచ్చపు కూటికి ఆడువారిదే
నెత్తురు చూడగల్గుదువు, నిల్వగ ఘోర రణాంగణమ్మునన్!

అబలను నన్ను బొంగరములాట నెపంబిడి కొట్టినాడ, నీ
వబలలపైని పౌరుషము లంతియు; కారెమపూడిలోన వా
రబలలు కారు యుద్ధమున అంతకు సన్నిధి కంపువారు; నే
నబలను గాన, నేనిట అయ్యొ మొగమ్మున మొద్దులైతగన్!

కత్తికి కత్తిగా నిలచి కారెమపూడిని యుద్ధభూమిలో
నెత్తురు లోడ్చి గొంవము నల్పు ప్రజాళిని రెచ్చగొట్టె, ఈ
ఎత్తున బ్రహ్మనాయుడు జయించిన చచ్చిన వంశవృక్షమున్
పొత్తిలిదాచి పగ ఎనుబోతును వీధుల నచ్చుబోయుచున్!

సిగ్గులేనికుక్క శిరమువంచి నిలచు!
ఆడువారిపైన ఆడదగునె?
సరసమాడ నేను సాని సబ్బాయినా?
పందవోలె బ్రతుక ఫలము కలదె?

అనిన; హుంకరించి, అనపోతు డామెతో
"చాలు పలుకమాని చనుము మేలు!
నాల్కలాగి నిన్ను నరకిన నీతాత
ఎవ్వ డస్సుపడెడి ఇప్పుడిచట!
పసుపు కుంకుమలిచ్చి నీ వరకు వచ్చి
రమ్ము తల్లి! ఇటన్ బొంగరమ్ములాట
చూడరమ్మని పిల్చిన జాడనెంతు
పొమ్ము చాలిక!" అను, అనపోతు జూచి.

చనెను చిన్నది తిట్లుచు తనివిదీర;
కాలు డవమానభరమున పల్కలేక
కనులుగ్రమ్మిన నీటితో జననికడకు
చనెను; పల్నాటి యుద్ధము సాగుననుచు.

బాలచంద్రుడు :-

నీ గజనిమ్మ పూజలు జరించిన పుణ్యఫలమ్ము రక్షణో
ద్యోగము పూని ఖడ్గధర యుద్ధము సేయ సనన్ మరెంతగా
నీ గరువమ్ము మించు జననీ! ఒకనాటికి తప్పబోని కా
లాగమనమ్ము సేత లిటులాయెగదా అని, ఎంచ దోషమే!
కాలగతిన్ వినాశనము గల్గెడు, దేహముపై మమత్వముల్
చాలును; కాలవేగమున చావని కీర్తి ఘటించు వేళ, ఈ
ఆలము పేర వచ్చె; ఇది అందరకున్ బడిరాదు; కీర్తియో
మూలల మ్రగ్గిమ్రగ్గి చను బుద్బుదకాయము తేల్చివేయగన్.

నశ్వరమైన దేహమున నాటిన మోహాలతల్ నశించి, ఈ శాశ్వతమైన కీర్తికయి చచ్చిన దోషము లేదు; యుద్ధ మం దీశ్వరు నాన యున్న యటులే అగు; నిల్చును కీర్తికాయు; మీ విశ్వముగాంచునే బ్రితుక నీరునో? లే కొక వీరమాతనో!

శీలమువారి వంశమున చిచ్చులపిడుగు జనించుగాని, చి చ్చాలకు దోయిలించి మనజాలిన చాలను జీవి లేదు; పే రోలగ మందు నిల్చిన నోహో అని అందరు మెచ్చువాని ఇ ట్లాలవు! శ్రీరుతన్ తనయు లావు తలంపక పల్కె దీగతిన్?

చిన్నవాడ ననుచు నన్ను తలంతువు
యుద్ధమేల ననుచు నూరడింతు?
నన్ను నేనె తెలుప అహమని ఎంతురు;
కొండ మిరుప తెలియు కొరుక వలెను.

వీరమాతవు నీవె ఈ తీరు పల్క
తగునె? భారతీయులకు వితండ మిద్ది!
పుత్రి మోహాన నన్ రణభూమి కంప
కష్టు దగులుట న్యాయమటమ్మ! నీకు?

మాంచాల :-

ఈ మధురప్రభాతమున ఎన్ని శకుంతము లెన్ని గొంతులన్
ఏమని పాడుకొన్నవో సుమీ! ఫలియించె మదీయ వాంఛితం
బీ మధుభావనాతతుల నింపిన తీయని గుండె తోడ నా
స్వామికి బాలచంద్రునకు స్వాగతమిత్తును వేయి గొంతులన్!

'కో' యని పొద్దుటన్ పలికె కోయిల; ఝుమ్మని భృంగ మేలనో
హాయిగ పువ్వుపైన నడయాడెను; పిచ్చుక జంట చెట్టుపై
కూయుచు ముచ్చట్లన్ పాడుచున్నవి; నే నిటు కాంచుచుండ ఏ
దో అనుభూతి "జల్లు" మని తోచిన దీ పరిణామ మందగన్!

'వచ్చుచున్నాడు దీనన లిచ్చి పనుపు
బాలు డుత్సాహమున పొంగు బలిమి మునకు'
అనుచు పొద్దుట కబురంపె పత్రిగాను;
మంచి అమృతము తల గుమ్మరించినారు.

ఎన్నటికేని నా విభున కేర్పడదా దయ! అట్టె కాంచు నం
చెన్ని దినాలనుండియొ నిరీక్షణసేయుచు నుంటి; ఎన్నియో
వెన్నెల రేలు నన్ విరహవేదన ముంచిన వీ దినాన నా
కన్నులవత్తితో గడపకాచిన భాగ్యము పండు తీయగా!

వియ్యములందుకొన్న చెడు వేళ అదేమొ ప్రియుఁడు నాపయిన్
నెయ్యము చూపబోడని అనేక విధమ్ములఁ నెంచి నా మదిన్
కుయ్యిడు నన్నుగాంచి ఇదుగో అనుపెంచెద రీ దినమ్ము; నే
దయ్యమునా ప్రభూ ! నను విదల్చితి రీ గతి జాలిమాలుచున్.

నీ సతి నగ్నిసాక్షిగ అనేకులు పెద్దలముందు పెండ్లియై
నీ సదనమ్ము ద్రొక్కితిని; నేటికి భాగ్యము పండె - యుద్ధ సం
తోషము నీ మదిన్ గడపఁద్రొక్కు విధుంజూసి నాకు గల్గు సం
తోసముఁ దీర, కుంకుమలతోఁ పూల మానసపూజ సేయుదున్.

కన్నీటితో ముందు కడిగిన తరువాత
పన్నీట కడిగెద పాదయుగము
హృదయాన మీ రూపు పదిలమ్ము చేసిన
పిదప ఆసనమును వేయుదాన
ఫాలభావాలతో పల్కరించిన మీద
పలికెద ప్రేమతో స్వాగతమ్ము
ఎదవిచ్చి మీ చేతి కచ్చిన పిమ్మట
పిరిగంధము బొట్టుపెట్టుదాన

మంగళారతు లిచ్చెద మనసు విప్పి
ఖడ్గమిత్తు నాదు హృదయాక్షతలతోడ
పలికెదను 'వీడుకోలు' సంబరముపడుచు
ఏడ్చుకొందును వెన్క మీ రేగ అనికి!

'వత్తు' రనుమాట అమృతంపు ఎత్తిపోత;
'కదనమేగెద' రనుమాట కత్తికోత;
ముట్టవలెను గులాబిని ముండ్లవద్ద
తీయని విషమ్ము నోటి కందీయవలెను.

రాడు రాడయ్యె పతి అను గోడుపోయి
వచ్చె రణమేగ నను చేడ్వవలయు నింక
అతుల ఘన విపత్కర పరిస్థితులలోన
త్రోయదలచిన నాకేల ఆయు విడుట ?



నాపతి ఈతడో ? ఆతడో ?
ఏ పగిదిన్ నేర్తు ఇప్పు డేర్పడ చెప్పన్ ?
రూపము లొక్కటి వీరికి
ప్రాపిత గంభీరు లతి విరాజిత తేజుల్.



అనపోతు :-

నిలు నిలు తల్లి! బ్రాహ్మణుడ నే అనపోతును; బాలుస్నేహా
త్సలత బలాన వచ్చితిని తప్పుకొనన్ దరిలేక; వానిపై
చిలుకుము గంధమాది శుభసిద్ధిని కోరెడు వస్తురాజముల్
పలుకుము మంగళారతులు, పంపుము వాని జయమ్ముగోరుచున్

'తాలినిగట్టు నా డవుడదాటుగ చూచితి అంతెగాని మాం
చాలను నే నెరుంగ' నని సత్యము పల్కుచు సిగ్గుచెందుచున్
బాలుడు తోడు నన్నుగొనివచ్చెను-భర్తను బాలచంద్రు నీ
వో లలితాంగి! కంట గనియుండకపోయితి వింతకాలమున్!

అదిగో వాకిటనిల్చి స్నేహితులు మా ఆలస్యమున్ చూచి పి
ల్చెద! రిందే ఇటులుంట మా కుచితమా? సేనల్ చనెన్-ధీరతన్
కదనంబం దరివీరులన్ నరుక ఏగన్ మేము పోజూతుమో
వదినా! నే నట వాకిటన్ నిలచెదన్ పంపించు మా అన్ననున్.

బాలచంద్రుడు :-
మాకిన్నడి నిల్చియున్నదిదె, మానిని సుందరరూప మిప్పుడే
కన్పడ నయ్యె; నీచసుఖ కాముకతన్ చరియించి, సానిపై
కన్పుచు మోసమందు కులకాంతను భార్యను విస్మరించితిన్
విన్పడ దయ్యె నా చెవుల, పెద్దలు 'ఛీ' అని మందలించినన్

భువన మోహన సౌందర్య మూర్తియైన
మగువ మాంచాల రూపు సంబరము గొలుపు;
ఇట్టి కులకాంత విడచి, నే నిన్నినాళ్ళు
సాని సబ్బాయి అధరమ్ము నాని నాడ !

♦ ♦ ♦

చేష్టలుడిగిన మాంచాల కష్టపడుచు
నవ్వు తెచ్చుకొని విచ్చెడు నవ్వు వోసి

హృదయ జనితావమాన మీార్ష్యేంగితమున
సిగ్గుబరువున తలవంచి ఎగ్గులాడె!

మాంచాల :—

యుద్ధము చేసి, శత్రువుల ఉక్కడగించి, అఖండ శక్తితో
పెద్దలపేరు నిల్ప తలపెట్టిన వీరులు! తల్లి ఆనపై
ముద్దులభార్య చూడ భయమొంది, హితున్ గొనివచ్చినార! లీ
పద్ధతి విన్నచో పరులు ఫక్కున నవ్వుచు గేలిసేయరే!

ఇంత భయంబదేల? తమ ఇంట పరుల్ వసియింపరయ్యొ, మీా
కాంతలు తప్ప! నేను కులకాంతను - భార్యను, నన్నుచూడ అ
భ్యంతరమేల? భార్యదరియన్ అనపోతుని సాయమేల? నే
వింత మృగంబు కానుగద వీరులు నన్గని పారిపోవగన్!

నడచివచ్చిన శ్రమదీర నడుము వాల్చి
పండుకొను డిట వలయు సంబారములను
కూర్చుకొనివత్తు, ఈలోన కొంత తడవు
విశ్రమించుడు, తరువాత వెడలవచ్చు.

బాలచంద్రుడు :—

రమ్మి చెలీ! విషాదమయ రాక్షస జీవితమున్ గ్రమించు మా
ర్గమ్మును మార్తు నా బ్రతుకు రాదిక పాడుము మంగళమ్ము లం
దమ్ములరాణి! మూాఢుడ సదా పెరవారల మాట నమ్మి నీ
కమ్మని జీవిత మ్మడవిగాచిన వెన్నెల చేసి నాడనే!

కన్నులు మానసమ్మును వికారవు కాటుక నల్లవడ్డ వే
దన్నను నేమిలాభము గతంబు గతంబె గతించె చాలు ను
త్పన్న కుచాగ్రసుందరి! విధాత విలాసము లేరెరుంగు వా?
రిన్ని దినాలు నిన్ విడిచి ఏచిన దుష్టత కేను కుందెదన్!

కరుణకు శాంతికిన్ మధుర కాంక్షలకున్ ప్రియురాలి ప్రేమకున్
కరకు దనమ్ము చూపిన సకల్మషు బంధనమున్ హొనర్చి నీ
పరువము నిల్పుకొమ్ము – ప్రతి భారతకాంతకు మార్గదర్శివై
పరగుము బంధితుండ దళవాయి సుమాస్త్రుడు లోగొనెన్ చెలీ!

అనుచు బాలుడు మృదువుగా అవధిలేని
మోహమున పల్క తాను సమ్మోహితయయి
మగువ మాంచాల తలవంచి మగనిచేరె;
దేహ మనకాశమున బుద్ధి ధిక్కరించు!

భార్య నక్కున గదియించి బాలచంద్రు
డధిక మోహాన చుంబనమాది క్రియల
ఊపిరి సలుపనీయక యున్న ఆమె
అమ్మహానంద మందెను బొమ్మవోలె!

అనపోతు :–

ఏమీ బాలక! యుద్ధభూమి చనగా ఏతెంచి నీ భార్యతో
ప్రేమాలోచన మున్గిపోయితివొకో! భేషయ్య! నీ తోడులై
మేమున్ పో కిట నిల్చిఉంటిమి వృథా! మే మేగగానైన నీ
ప్రేమోద్రేకము చెప్పనీయ దిక నుత్ప్రేక్ష్యంబుపై చెప్పటల్!

అనుచు అనపోతు గంభీరమైన వాక్కు
గడపకావలనుండి దుర్ఘటన వోలె
చెవుల పడినంత మాంచాల చెంగలించి
సిగ్గు చెందుచు దూరాన చేరి నిలచె.

మాంచాల :—

కార్యమపూడి యుద్ధమున కత్తిని దూసి మహోగ్రమూర్తులై
ధైర్యముచూపి శత్రులవిదల్చుట కార్యముగాని, ఇంటిలో
భార్యనుచూచుచున్ ప్రణయభాషణసల్పుచు కూరుచుంట స
త్కార్యమె? లెండు చాలునిక కామవిలాసము! కత్తి వట్టుడీ!

పోవలె యుద్ధభూమికి అభూతపరాక్రమ మండితోగ్రులై;
తేవలె మాతృభూమికి సుతీక్ష్ణ మహాద్భుత తేజసంపదల్;
రావలె కీర్తికాంతయు విరాజిత రాజసతేజు నోజనున్;
ఆవల కావలెన్ వలపులాపయి సౌఖ్యము భార్యపొందునున్.

ఏ దేశమ్మున జన్మమెత్తితిరొ మీ రే దేశమం దాడినా
రే దేశమ్మున కండలన్ పెనిచినా రే దేశమందుంటిరో
ఆ దేశమ్మునకే స్వతంత్రమునకై ఆదేశ యుద్ధమ్మునం
దీ దేహ మ్ముపయోగమైన పెరయున్నే జన్మసాఫల్యమున్!

బాలురు; వీరపుంగవులు; భారతమం దభిమన్యు సాదృశిన్
గ్రాలుచు యుద్ధరంగమున కత్తి కెదుర్కొనువాడు లేక ఆ

భీల ఖణాం ఖణాం ధ్వనుల భీకరయుద్ధము సల్పి భార్య మాం
చాలకు 'వీరపత్ని' యను స ద్బిరుదమ్ము నొసంగె నంచనన్.

అలరాజున్ విషమిచ్చి ఘోర మరణం బందించు దుర్మార్గునిన్
నలగాముండును నాగమాంబయు కనన్ నర్సింగు నీ కత్తితో
తలద్రెంపందగు! ఆత్మశాంతికయి రక్తంబిమ్ము పేరమ్మకున్
కలుగున్ శాంతి పరమ్మునందు నలభూకాంతుండు కీర్తించగన్.

గండర గండడై కరము కండువుతీర నఖండశక్తి బ్ర
హ్మాండము లల్లలాడ అరిమండలి గుండెలు బెండు వోవ ను
ద్దండత పిండు చెండు, సమదండధరుం డరివర్గ ఖండనో
ద్భండన పండితుం డిటుల పల్కెనె అంగ భవుండు పైకొనన్!

అరుల శిరాల ఆకసము నంటగ ఘోరతరాసి ధారలన్
కరకరకోసి యుద్ధమున కందుకముల్ బలె ఆడుకొంచు నె
త్తురుల మునింగి స్నేహితులతో జలక్రీడలు సల్పి మీరు సం
బరపడ చూచువారలు సెబాసని అందురు యుద్ధభూమిలో!

అంచితమా పరాక్రమము సం దరివైరుల మస్తకమ్ములన్
తుంచి రచించినన్ పసుపుతోరణముల్ మన మాతృభూమికి
పంచల కాపురమ్ము తలవాయ నశించి సుఖించు వార మీ
కుంచిన జీవితమ్ముల కగోచరమా సుఖ మప్డు వచ్చినన్!

ముక్తి మహా ప్రయాణమున ముం దరుగున్ పలనాటి సీమలో
భుక్తి నశించినట్టి చెడుబుద్ధుల శీర్షములెల్ల; వాని ఆ

సక్తి ఘటింపచేయ తమశక్తి భగీరథ శక్తి యయ్యోడిన్
రక్తపు టేరులం దరి శిరమ్ములు పోయెడి నల్లకల్వలై

విహరింపగా వలె వినువీధులందున
కంఠముల్ గ్రద్దలై ఖండితములు
నడయాడగా వలె నక్షత్రమార్గాన
తేజులు రక్త విరాజితములు
తళుకింపగా వలె తారకాపథములో
కత్తులు మెరపులై కాంతిదములు
ప్రవహింపగా వలె పాతాళ గంగలై
నెత్తురుల్ భయదంపు చిత్తరువులు

వీర పత్నుల కుంకుమ వెలితి పడగ
జువ్వరించెడి మిముచూచి చోద్యమంది
అట్టి మృతవీరు లాకాశమందు నిల్వ
చేయవలె నయ్య యుద్ధము జీవితేశ!

కనుపించి నంతనే కళదప్పి నాగమ్మ
మొగము తెల్లన గాగ మూర్ఛవోగ
హుంకరించిన అంత సంకటపడి రాజు
వెనుచూపి పరువెత్తు విధము తోప
శక్తిదూసిన అంత కలుషాత్ము నరసింగు
శిర ముర్విపై పడి దొరలు చుండ
వ్రేటు వేసిన అంత వేవేలు మరణించి
వివిధ సైన్యంబులు విరిగి పార

వీర పల్నాటి యుద్ధాన వీర వరుల
ఎల్లరిన్ మించుచున్ విహరింతు రేని
భాగ్యమేముండు మీకు నే భార్యనగుట
బాలు **మాంచాల**యే 'వీరపత్ని' అంద్రు !

బాలునిలేఖ :-

"భూసురు డెప్పుడేని రణభూముల ప్రాణము వాసెనేని ఆ
దోసము ప్రోత్సహించు నరు ద్రోయు మహాఘములోన; బాలుపై
నోసము పూన కేగుము పురోహిత కాంక్ష గృహమ్ము సేర; గ
నాశము చెందినన్, గెలిచినన్ రణమందు, తరింతు పాపముల్

నీకు నాకును నిజమైన స్నేహమున్న
అన్నమాటకు విలువ నీకున్న ఎడల
అరుగు మేడపి, కచ్చటి ఆడువారి
రక్షణమ్మున కీవు సంరక్షకునిగ.

నిన్ను వెనుక కనిపి నే చనుచున్నాడ
ఉత్తరమ్ము తెలుపు ఉన్నరీతి;
చెట్టు దాటి కదల చెన్న కేశవు నాన
బ్రహ్మనాయు నాన, బాలునాన!"

కట్టెదుటన్ కనంబడుచు గాలికి నూగుచు చెట్టుపైన చూ
పట్టెడు కత్తిగుర్తు తన ప్రాణసఖుండు లిఖించు లేఖలో
ఇట్టిడు వార్తలన్ చదివి, ఇంగలముల్ కనుదోయి రాల్చుచున్
నెట్టన కోపమందుసని నిల్చి తలంచెడు భూసురుండటన్.

కనుబొమల్ కత్తులు కలియగా నొకచోట
కుంతమ్ము నేలకు గ్రుచ్చునొకట
కనుపాప విప్పారి కనిన రహస్యమ్ము
చీల్చిన మది తలవ్రాల్చు నొకట
కను కొలంకుల నీరు గ్రమ్మి ధారలు వార
కార్యమపుడె పేరు కాంచునొకట
కన్నుల విస్ఫులింగమ్ములు రాలగా
ఘోరియదీయ నొఱను డరియునొకట

అరిగి ముందున, కర్మము నామతించు
తిరిగి వెన్కకు, కని లేఖ దిగ్భ్రమించు
నిలచి, ఆలోచనలతోడ నీరసించు
పిదప పనపోతు శౌర్యాన విక్రమించు.

'చెన్నుని ఆన బ్రహ్మనకు చెల్లును; బ్రహ్మన ఆన బాలుపై
ఉన్నతి గాంచు; బాలునకు నున్నది భార్య; పనేమినాటు శౌ
ర్యోన్నతి గన్న బ్రాహ్మణుడు; ఉండిన ఉందును, చెత్తునేని వే
రెవ్వడు పొందలేని యశమ్మును ఆంధ్ర చరిత్రమందునన్

దేశకల్యాణమును ఎంచు తెలివి ఉన్న
ఉడుకు రక్తము దేహాన ఉరుకు లిడిన
అరుల నురుమాడ ఎవరైన అరుగవచ్చు
కులముతో ఏల? వీర దోర్బలము వలయు!

కులము ప్రధానమౌనొ? రిపుకోటుల కుంతము లాడునట్టి సం
కుల సమరాంగణమ్మున అకుంఠిత శౌర్యముతోడ వైరివీ
రుల బలిసేయు వేళల నిరూపణ కగ్గముగాని సద్భుజా
బలము ప్రధానమో ఎరుగవా? రణకర్ముడ బాలచంద్రుడా!

వీరులకే కులమ్మనెడి వెఱ్ఱిని నీ వొకరుండ వీ ధరన్
బారులు బూరులై పలుక భాష్యములన్ సరిపోవు; లేనిచో
కౌరవ యుద్ధమందు తన కార్ముక మెత్తక ద్రోణుడున్నచో
వీరులు ధార్తరాష్ట్రులు తపించరె అస్త్రను చేతి వింటికిన్.

అన్నా! ఎంతటి మోసకారివయితన్నా! యుద్ధ సంరంభ మం
దున్నా నంతియగాని ఉంగరము సన్మానించగా వీడి రా
మున్నావంచు ఎరుంగ నీ విడిది ఇచ్చో నీవు తే బంపగా
నన్నే ఎంచిన ఎంచనీప్పు తలతుఁ మాంచాల ఆలస్యముఁ

చేలతనమ్మునన్ పలికి, భీమబలున్ నను నిల్పినావె మాం
చాల! ఇదేటి మోసము దిశాంత సుకీర్తి విరాజితోద్భవుల్
శీలము వారి కోటలవు! శీఘ్రము వంచని వీరమూర్తి మా
బాలుని భార్యవయ్యు! తలవంపులు సేతువు 'గండు' వారికిఁ

కోమటి కోడలే మెరుగు కొంతకు కొంత రణమ్ము కేగ మ
మ్మామెయె ప్రోత్సహించినది ఆడిన మాటల లెక్క ఏల? నీ
వేమొ రణమ్ము సేయుటకు ఏగెడి ఏస్గుర మమ్ము చీల్చి చీ
భూమిసుతాగ్రగణ్యత సపూజ్యసి చేతువు నేడు నన్నిటన్.

బాపడు యుద్ధరంగమున ప్రాణము వాసిన బాల చెందునో
పాపము; పిచ్చిదానవయి పల్కితివో? మరి యుద్ధభూమిలో
నీ పతి చెందబోవు ఘన నిర్మల సద్యశ వైభవమ్ము కీ
బాపని కత్తి అడ్డమని భావన సేసితివో? మరేమొ లే!

భార్య వచించు మాటలకు బాలుని తెల్వి నశించిపోయె; ఈ
కార్యమపూడి యుద్ధమున కాగల నాశము తెల్పునేమొ నీ
కార్యము? దోషబుద్ధి కలకాలము నిల్చునె? దేశభక్తు దో
ర్వీర్యము నిష్ఫలం బగుచు విగ్రహ నిగ్రహమయ్యె మిత్రుచే!

కండకు కండ చీల్చి, విహగమ్ముల కాకలి తీర్చి, వైరులన్
గుండెలు బెగ్గడిల్ల ధరగూల్చి, రణాంగణమందు, మద్భుజా
ఖండ బలమ్ముతోన నలగాముని నాయకురాలి రక్తమున్
పిండి తదీయ దానమున పెద్దల తృప్తిని కాంచ నెంచితిన్.

ఓజ వధించువాడ ఘన యుద్ధయు నం దరివీరు లందరన్
రాజస మొప్ప శత్రుల పరాజితులన్ పొనరించువాడ, నీ
రాజస మీయ తెల్గు లజరామరణమ్మగు కీర్తితోడ నే
రాజిలువాడ నా నుదుటివ్రాలున బాలుని వ్రాలు లేనిచో

బాల్యమందుండి స్నేహ సంబంధ మొకటి
విడువనీయదు దేహముల్ వేరులైన
విడిచి రణరంగమున కేగ వేడ్క పడెదు
బాలచంద్ర! నీ వొకడవే ప్రాముకొనుము!

ఏ జనుచుంటి యుద్ధమున, కేగుము వెన్క కటంచు వ్రాసి ని
ర్వ్యాజముగా త్వదీయ పరమాదరమున్ చిలికించి లేఖలో
భూజముపైన గీల్కొలిపి పోయితివా వెలనాటిబిడ్డ! నా
నైజమెకాదు వీరునిగుణమ్మొ రణమ్మున కేగ మానుటల్?

ఎరుగుదు వీరధర్మముల; ఎక్కటి నా రణ శూర మూర్తి న
న్నెరుగుదు; నాదు దోర్బలము నేచు మహత్తర ధైర్యశక్తియున్
ఎఱుగుదు; నీ వెఱుంగకయ ఏర్పడ దియ్యది, నాకు బంధనం;
బరయమిలేని భార్య చెవినాడిన పల్కుల కల్గు దోషమై

భండనమ్ము సేయ పనికిరానైతిని
బ్రాహ్మణుండ నగుట పాప మగుచు;
ఇంటికేగ కలుగ ఇల్లాండ్రికైనను
రక్షకుండ నేని! కుక్షినిండు!

విజయూర్భటుల శత్రువీరుల రణభూమి
మానక నరికెడు మంత్రఫలము
వైరి యోధులనెల్ల వైతరణీనది
దాటింపచేయు అధ్యయన ఫలము
అరిమస్తకమ్ముల ఆహవ హోమాగ్ని
కర్పించి వేల్చెడు యజ్ఞఫలము
శత్రునాశముకోరి సలిపెడు సమరాన
జితదుష్టమగు పురోహిత ఫలమ్ము

చెందనీయవు నీ యానచేసి నిలిపి
బాలచంద్ర! నన్నిటుల సద్బ్రాహ్మణునిగ
ఒనర చేతువు కర్మ నియుక్తుడవయి;
బ్రాహ్మణుడ గాక ఏమి సద్బ్రాహ్మణుండ!

జరుగుచున్న దచట స్వాతంత్ర్య సమరమ్ము
దేశ సేవ చేయ తిరిగి పొమ్ము
దీని మిగిలిపోవ దేవుడే ఆశ; పై
బ్రహ్మనాయు డొకడు! బాలు డొకడు!

పోగల జీవముల్ నిలచిపోవు భవత్ కృపచేత-బ్రాహ్మణో
ద్యోగము మారబోదు భవదుజ్జ్వల శాసనమందు - కీర్తి సం
యోగము నా మొగమ్మున నియుక్తము గా కిటువంటి బుద్ధి నీ
కాగత మయ్యెగాని యెడ అయ్యెడినే అనపోతు అప్పటల్?

యుద్ధభూమి కేగ ఉసుకెత్తు నన్నిటు
లాప గల్గినాడ వాసవట్టి
బ్రహ్మవ్రాలు తుడుపు బ్రహ్మన్న బిడ్డవు
నీదువ్రాలు మిగుల నేర్వగలమె?

కాదనరాదు ఘోరమగు కార్యము బ్రాహ్మణహత్య! మిత్రుపై
కాదనరాదు స్నేహితుని కట్టడి; భార్య వచించె నన్న చో
కాదనరాదు కోరెను సుఖమ్ము పతివ్రత భర్త కెప్పుడున్;
కాదనరాదు దుష్ట విధి కర్మ; నరుండు నిమిత్తమాత్రుడే!"

ఈ విధి మానసమ్మున అనేక విధమ్ముల నెంచునట్టి శౌ
ర్యావహమూర్తి ఆహవ దిశాగతి మాడచి చూచె; నెత్తిపై
ఆవిరి గ్రక్కు భోజనము లాహవ భూమికి; ఇంతలోన ఏ
ఆవడి ఉప్పతిల్లెనో గదా! అనపోతుని కన్ను తెఱ్ఱనెం!

'రమ్ము మాడచీ! ఇటు చేర ర'మ్మటంచు
పిలిచి, ఆబిడ దరియ రా గలుగు లోన
ఛురియ నొరనుండి అతిజవ పెరికినాడు
తెలియదా వీరు మనసునం దేమికలదొ?

కనుల నిశ్చయంబు కన్పించుచుండగా
పాత్రికమువులోన పొడుచుకొన్న
కత్తి తళుకుమన్న కాంచిన మాడచి
ఆప్రనుమ వెనుక కరుగబోయె!

'చెల్లి మాడచి! భయమేల? చేర రమ్ము
యుద్ధభూమికి పోవుచుంటి నిపు;
కనుక నీచేతి కిచ్చి నే పనుపుచుండ
బాలు కనపోతు పంపించు బహుమతులను!

ఈ దురదృష్టజాతకు అహీన పరాక్రమ దోర్బలమ్ము లి
ట్లీ దినమందు త్రోయబడె ఎందులకున్ కొరగాని నాచు! ఆ
యోధన పాండితీ గరిమ ఊరక నే నశియించు; బాలు నే
కాదన లేక వెన్కకరుగన్ మనసొప్పక ఇట్లు చేసితిన్!

బాలుకీ ప్రేగు 'లనపోతు పంపె' ననుచు;
అతని శనపోతుపై ప్రేమ అమరునేని,
నన్ను దరియగ మదిలోన నున్న ఎడల,
స్వర్గ మరుదేం నను చూడజాలు దనుము!,

బాలచంద్రుడు:-

అండ నశించెనంచు తెగ నాహవ కేళికపిల్చినారం లీ
దండి మగల్ కిరాతకులు దస్యులు; నే డిటువంక చూచినన్
గుండెలు బెంకపోయినవి, కోరెద రీ గతి సంధియంచు; మీ
కండలు దూదులైన పొరకాయల ఖర్మముగాలె మేడపిన్

మేమును వీర పుంగవులము - నలగాముని దుష్టబుద్ధి కౌ
గాముల పైపై మింకపయి కాదగు యుద్ధమటంచు నేడపిన్
కామిను లుల్లసిల్ల రణకర్మకు పర్వున వచ్చినట్టి మీ
రేమని మీసముల్ దిగిచి ఇంట్లకు పోయెదరయ్య నాయకుల్?

సంధి నొనర్చవచ్చిరట! చాలిక నేటికి బుద్ధివచ్చె ఈ
గ్రంధము చాలునంచు నలగాముడు వార్తల పంపెనంట! దు
ర్గంధము వేయకే నరసరాజును నాయకురాలు పీన్గులై
అంధుల కిప్పుడే కనుల కావృతమూ పొంపోయె ఏటికో!

కోట కేతుని కే వనిపాట లేక
ఊరి కే ఉన్న పంపించినారు గాని
సంధి కానున్న, అలరాజు చావ నేల?
నాగమాంబయె నలగాము నడుపుటేల?

మాత్ర సమానముగా మాచెర్ల వీరమే
సంధి ఒప్పందాల రంధివలన ?
లంకన్న వీరత్వ మింకను మరువమే
సంధి ఒప్పందాల రంధి వలన ?
విడనాడి మందాడి నీరు మేడిపి పోమె
సంధి ఒప్పందాల రంధి వలన ?
అలరాజు మరణమ్ము కలిగింపరే వారు
సంధి ఒప్పందాల రంధి వలన ?

అన్ని విధముల సంధి సాధించె మనసు
చాలవె సంధిమాటలు, బాలమేల ?
వీరవరులెల్ల యుద్ధము కోరవలయు
సంధి ఏటికి పో ? రేపు చావ మొక్కొ ?

ఓయి కేతరాజ ! ఊరక మాటల
ఏమి లాభమింక ఇప్పుగ నుడువ;
సంధి కుదురుడసుము బాపు తెల్పెసుము
నాగమాంబ తెలుప పోగదయ్య !

మా బలగమ్ము గాంచి అణుమాత్రము ధైర్యములేక సంధికై లోబడినారు గాని, అవలోకనమున్ పొసరించుకొండు; వీరోబయ లొక్కొ! మీరలెటులొగ్గాపిన నూగుట కట్లు? సంధికై లోబడ మింక మీ రోగుల లోకపు కన్నుల గప్ప చూచినన్!

'మాసలి బ్రహ్మన్న నలగాము ముద్దుమాచి
సంధి కొప్పక పోవునా నాలు' ననుచు
తెలివి నాయకురాలు సంధించు నకట!
ప్రాణముండిన బాలసాడు బాగు పడును!

పలుమాటల్ వచియింప నేల మును మాపై ఉన్న క్రౌర్యంబుతో
మలిదేవాదులు రాజ్యభాగమునకై మా మిత్రునిన్ సంధికై
అలరాజున్ పనుపన్ విషాన్న మిడరే? అవ్వాని చంపింపరే?
తులువల్ మీవలె రాయబారి నయినన్ దుష్టత్వమున్ చూపమే

నరసింహులతల నేను నరికి తెచ్చెదుదాక
సంధికై మాటాడ చాల మనుము!
నాయకురాలైన నాగమ్మ ప్రాణాలు
సంధితో నిలువగా చాల వనుము!
మలిదేవు బాధలే నలగాము పాలుగా
సంధిచే చేయగా చాల మనుము!
అలరాజు లంకన్న లాదిగా వీరులు
సంధి స్వర్గముగొన చాల రనుము!

సంధి నొనరింప నాత్యమ్ము సలుపువారి
చంపు చవటల మేము కాజాల మనుము!
పోయి నలగాముతో యుద్ధ భూమిలోన
కత్తి కెదిరిన సంధియే కలుగు ననుము!

బ్రహ్మన్న:-

కలిగెడు రక్తపాతమున కన్నులు చెమర్చుట కంటె, ముందుగా
కలిగిన సంధితో నిలుపకల్గిన రక్తము, చాలు నంచు నే
వలదనినాడ యుద్ధమని వాక్యము నే డది వీసులాం! మీ
బలమును జూపి నాగమను బంధనమున్ పొనరించి తేకదో!

బాలుడు:-

మును పొనరించు నా ప్రతిన పూర్తి ఒనర్పగ, నారసింహునిన్
తునుమ రణమ్మునందు, ఘన దోర్బలయుక్తుడ నేను పోయెదన్!
పనుప గదయ్య నన్నిపుడె ఖండన కేళికి, మీ రొసంగు దీ
వెనల మహాప్రభావమున బెగ్గడిలన్ అరివీరు లెల్లగున్!

♦ ♦ ♦

"ఇదె కొని తెచ్చినాడ శిర మియ్యది మా అలరాజు శాంతి దో
హదము; దురాత్ముడౌ నరసహంతకు శీర్షము; దీని తోడ స
మ్మదమున నుండుగాక అలభూపతి స్వర్గమునందు భార్యతో
మదిగల చింతపాయ, అవమానముపాయ, అఖండ తృప్తిమై!

బ్రహ్మన్న:-

తృప్తియగున్ సుమీ తమకు తెచ్చిన బంటు శిరమ్ముతో దివిన్
లుప్తములైన సౌఖ్యములలో అలరాజునకున్ విముక్తి; ఈ
ఆప్తి కతండు పొంగు ఇది ఆప్తహితుండు శ్రమించి సేయ సం
తృప్తి సుమీ! నిజమ్ముగ ఇదే యగు స్నేహము లోకమందునన్

పొంది సుఖముల అలరాజు పొంగిపోయె!
పొంగు ఐతాంబ తాగన్న పుత్త్రి కనిన!
ఉబ్బి తబ్బిబ్బు లాదు నే నూరకొనక!
పీరుషై బంటు చంపు కుమారు కనుచు!

వలదని అన్నమాట చెవి పట్టదు; మానక యుద్ధభూమిలో
తల నరుకన్ గలాడనని దంభముపల్కితి నారసింహుడన్
కలకున కానలేక ఒక కాలరి చంపితె? నీ వొకండవే
పులివి సుమీ! వచించితివి పో పలనాటికి మాటపోటులన్.

'మాట మన్నింపు లేని నీ మాట కొఱకు
ఆత్మ సంత్యాగ మొనరించె అతని పేర్మి
లవిగొ! నీ మిత్త్రి కనపోతు పంపె' అన్న
బాలు డా మాట విని కొయ్యబారిపోయె!



బ్రహ్మన్న :-

నాయకురాలి చేతల వినాశనమున్ కననౌ అనుంగు రా
ణ్ణాయక సంతతిన్ మొదలు నాంది వచించితె నర్సరాజ! నీ
ఆయువు తీరిపోయెనె? మహావిరతిన్ కనినావె నేటికో
నాయన! నిన్ను నున్ పెనిచినాడగదోయి కరంబు పేర్మితో

'బ్రహ్మనామాత్యు చేతిలో వదలినాడ
బిడ్డ లందర ఆతడే పెనుచు' ననుచు

హాయిగా స్వర్గమున కేగె అలుగురాజు
మరణ మందితి నిను నేను నగసరాజ!

బాలుడు :-
అరి శిరమంచు తెచ్చినది ఔనని కాదని చెప్ప కే సభన్
పరువము డీయ గొప్పయగు భంజన భూమిని బాలచంద్రుడే
నరికి శిరంబు దే, మరల నష్టము కల్గినరీతి వచ్చినన్
పరువముకల్గు మీ కెపుడు బ్రహ్మన! చాలిక రాజకీయముల్!

మొసలి కన్నీటి ధారల ముదము గొంద
తగిన నలగాము ప్రాణాలు తరలవేని
కలుగు లాభము. మీ ఏర్పు కనిన వారు
మెచ్చుకొందురు పో మీ మృదుల హృదిని!

అలరాజున్ విషమిచ్చి చంపకలిగెన్ హంతవ్యు డీతండు, నే
కలగన్ చంపితి వీరధర్మములతో; కాబట్టి చింతింప; ఈ
వల నీ బోటులు లెక్కిరించిన స్వలాభాపేక్ష దుఃఖించినన్
భళిరా! బ్రహ్మన రాజకీయ నిపుణత్వం బిట్లు బ్రహ్మాండమా!

బ్రహ్మన్న:-
అవునోయీ! రణభూమి వీడితి వికే ఆపత్తు రాబోదు; వీ
ర వరుం డేగతి మాటలాడిన అరుల్ రాబోరు; నీ తండ్రియో
ఎవడో! నీ పని మెచ్చునట్టి అతనిన్ ఇచ్చాను సారమ్ముగా
అవలన్ ప్రోయగ వచ్చు నీ ఘనత ఆహా! అంచు కీర్తింపగన్!

బ్రహ్మనాయామాత్య జన్మ పావనము గాగ
నేటి కొకడవు ఘనుడవు నిలచినావు!
వేలు చూప నా రాజకీయాల వంక;
వెనుక నొక గుర్రపు పిల్లను వెక్కిరించె!

చిన్నతనమున పెంచిన జీవినగుట
నరస రాణ్మాతృతి కన్ను చెమరిచె నాకు;
రాజకీయాల ముడిపెట్టి రభస చేయు
విమతులకు వెన్ను చూపిన వీరు డిపుడు!

అనిన బ్రహ్మన పలుకులు విసిన బాలు
సుగుర్రై కోపమున దేహమూగలాడ
నిగుడుమని వెను దిరిగి తా నరిగినాడు
యుద్ధభూమికి శత్రుస్త్రిపు లోవాటిలగ!

అరిగి ఎదరిన ప్రతివాని నరికి నరికె
నన్ను చూపిన వడలని నంటు తపిగి
శత్రుకోటుల నాశము సల్పువాని
బాలు గాంచిన అరు లతి భయము నొంద.

'బాలకు డితడొక్కడె! రణ పాండితి ఇందర చంపుచుండ, మీ
రేల కరమ్ములన్ ముడిచి ఈ గతి వెన్కకు పారి? వెంటనే
ఆలము సేయరండు మనమందర మొక్కని చంపలేమె ఆ
బాలుని చుట్టుముట్టి అలభారత మం దభిమన్యు నీతిగా'

అనుచు కృత నిశ్చితార్థుడై తనను చుట్టు
కొనిన శత్రుల నురుమాడి తన బలమ్ము
తగ్గి నటుతోఁచి బాలుఁడు తనువు వీడె
బాణముల పాలి పాన్పై పడుట చేసి.

అతని మృతికి వియచ్చరు లడలలేదు;
యుద్ధ మన్యాయమని ఎవ్వ రార్చలేదు;
స్వాగతమ్మిడ దేవ పుష్పకము లేదు;
కాని, 'కృష్ణా!' అని పలికె గ్రద్ద ఒకఁడు!

"బ్రహ్మనాయుని నాదము ప్రీతిని కాదు;
ప్రభువు నలగాము రక్షించు పటిమ కాదు;
జరుగు యుద్ధము శైవ వైష్ణవుల మధ్య;
నేల కొరకయి కాదు; మతాల కొఱకు!

పిని శైవమ్ము నాగమ పిడి లేదు;
విష్ణుభక్తుని బ్రహ్మన్న విడువ లేడు;
ఫాలనేత్రుని కంటిని పాలుగావు;
తెంపు తెగ్గోయి శైవులు తెంపు రంపు!

నాయకురాలు తానయి ఘనాఘన గర్జన లుల్లసిల్ల వేం
చేయును, యుద్ధభూమికి; సళింపుచును వైష్ణవజాతి; తెంపు తెం
గ్గోయి లలాటనేత్రు డిపు డేర్పడినాడ? మన నాగమాంబగా
రాయుతమ్మైరి; చూడుడదె ఆహవ భూమిని శైవ లీలలన్."

అనుచు శైవులు రణభూమి అతిశయించి
నాగమాంబకు సైదోడు సరికి సరికి
అరుల చంపిరి ప్రాణములైన లెక్క
కొనక పలనాటి యుద్ధాన ఘోరముగను.

'హరహర! మహాదేవ!' అని వినిపించునా
కరకర తెగిపడు కంఠములకు?
'జయ! త్రిపురాంతకా! జయ!' అన్న వినరా
పరువెత్తి దాగెడి అరులమూక?
'శివ! నాగభూషణా! శ్రీకంఠ' అను కేక
అవని కూలెడి వారి చెవులపడునె?
'ఫాలలోచన! అరిభంజకా!' అను ధ్వని
పారునంతకు అరుల్ పారినారె?

భళిర నాగమ్మ! నీ జన్మ ఫలిత మొందె!
ఆడుదానవు కావు! నిన్నాటు తలంచ
శక్తి వారల పని! మహా సింహమూర్తి
ప్రళయశక్తివి! పలనాటి విలయకారి!

నాగమ:-

"మన శైవ సంతాన మహిమాతిశయమును
పలనాడు కతలుగా పాడుగాక!
త్రిపురారి దివ్యాతి దివ్యమౌ తేజస్సు
తెలుగునేలకు వెల్గు తెచ్చుగాక!
శ్రీకంఠ దుర్వాద శివతాండవమ్మున
భరతము పాపముల్ వాయుగాక!
ఫాలలోచను భయదాలోకనమ్మున
అరిజగమ్ములు దగ్ధమౌను గాక!

కనుమదాటి వైష్ణవుడు గాకలుగునేని
నాగమాంబయు దాటు పల్నాటి ఎల్ల;
కత్తి నాయకురాలికి కలుగునేని;
విష్ణుతేరాడెదురు లెక్క వైష్ణవులోకా ?"
కనుమదగ్గర నాగమ్మ కత్తివలన
రక్త మేరులుగా జారె; శక్తిపోలె
నాగమాంబ రణమ్మును నడపె నచట
కలుగు కనుమకు 'నాగమ్మ కనుమ' పేరు!

ముగురు మలిదేవులును రణభూమిలోన
మరణ మందిరి; బ్రహ్మన్న మనసు క్రుంగ;
నాగమాంబను బంధించి నడిపి తెచ్చి
నిలిపె కన్నమ; బ్రహ్మన ఎదుట నాడు.

బ్రహ్మన్న:-

కన్నులజారు నశ్రువుల గాంచుచు నాయకురాలి వంక బ్ర
హ్మన్న అనెన్; వినాశనపు మారణహోమము చూచి తింక నీ
కన్నులు చల్ల వడ్డవె? అకారణ వైరము నూని మా వయిన్
అన్నల తమ్ములన్ రణమునందు మతమ్ములపేర చంపుదే?
మతములువచ్చి, మానవులమార్చి కిరాతుల చేయుచున్న చో
మతములు కావు; ధర్మములు మానవతన్ విడనాడునేని ఈ
బ్రతుకులు బుద్బుదమ్ములు; కృపారహితాత్మకు శాంతిఉండునే?
గతికిన చోట అగ్నినిడి కాంచుట హీనము కాదె నాగమా?

దేవుని పేర నింత బలి తెచ్చి బరంగితె? నాగమాంబ! నీ
దేవుని పొట్టనిండె, మలిదేవుల కందర మిగ్రింగి త్రేన్చెనన్
కావలెనంచు పూనుకొని కత్తిధరించితి వీవు, నీకు నీ
శైవపు పిచ్చిగాని, ప్రజ చచ్చుట చూడకపోతి వింతయున్!

నలుగురు చేరి, నన్ను, నిను, నాలుగు మాటల నాడుకొందు రీ
కలనకు నాశనమ్మునకు కారణభూతుల మంచు, యుద్ధ సం
చలనము తెచ్చిపెట్టితివి శైవము వైష్ణవమంచు, హాయిగా
కలకలనాడు నాడుపయి గ్రద్దలు వాలెను నేడు నాగమా!

ఇంత రణమ్ము చేసితివి? ఇందరి ప్రాణములన్ హరించి నా
వంతియుగాని తృప్తికన్గైతివె ఆత్మకు శాంతి గల్గునే?
శాంతియు దాంతియున్ సహన సంపదయున్ కలమానవుండె అ
శ్రాంతము హాయిగా బ్రతుకజాలు సుమీ ధర నాగమాంబరో!

మంత్రిణివై ప్రజాహితము మాత్రము చూడక రాజుగారి నీ
మంత్రముతోడ స్వార్థమున మచ్చికచేసి నిరంతరాయమై
తంత్రములెల్ల సాగుటకు ధర్మ మధర్మము లేర్పరించి, ఈ
మంత్రుల యోగ్యతన్ మసిగ మార్చితె దుష్టత నీవు నాగమా

ప్రజల మనసు తెలిసి ప్రభువులు నడచిన
శాంతి సౌఖ్యములకు చావులేదు;
ప్రభుల స్వార్థబుద్ధి ప్రబలిన, ప్రజలలో
కలుగు దుష్టబుద్ధి; కలుగు కీడు.

నీ వొకసారి నీ మనసు నిల్పి గతంబును కాంచు; మే పటిన్
దేవుని ప్రీతికై జరుప చెప్పితె రాజును; మంత్రి మాటలే
కావలె గాని వేరొకడు కల్గునె రాజుల ఆజ్ఞలోన సం
భావన చేసినన్ ప్రజల ప్రాణము తీసిన ఏది చేసినన్!

నీవు చేయించు దోషముల్ నీకె తగులు
పాపపుణ్యాలు కనుపించె బ్రతుకులోనె
సాగి నన్నాళ్ళు స్వామ్యముల్ నలిపినావు
పండె పాపము కలిగె నీ బంధనములు.

నిన్న రణమ్మునన్ తునిమి, నీ రుధిరమ్మును క్రోలలేక నే
కన్నమదాసు వారి కిటు కట్టి ఇటన్ నిను నిల్పలేదు; నీ
కెన్నటికైన పాపభయ మెప్పుడి అందరు తోడు నీడగా
కన్నులగాంచి హాయిమెయి కాలము పుత్తువటంచు నెంచియే?

నీవు త్రాగినీ విధములు నిండుప్రాణ
ములను తీయుట ఎవనికి భూమిమీద
బ్రహ్మ ఒక్కడె దేహికి ప్రాణమిచ్చు
బ్రతుక కొన్నాళ్ళు ధరపైన పగుల కొఱకు!

ఇపుడు తలవంచి నిలచిన ఏమిలాభ?
మేని ధ్యేయము ప్రాణికి ఇతరులకును
శ్రేయ మభిలషణీయమై జీవితమున
బ్రతుకవలెను పశ్చాత్తాప ఫలము గోలి!

వదల కపోయి కన్నమ! అచారణధర్మము లెల్ల దేవుపై
వదలిన ఆతడే గను; స్వభావ దురంతక మెల్ల వేళలన్
కదలదు; నాగమా వినుము! కాంచుము నీవలె ఎల్ల వారి; ఎ
య్యదియును శాశ్వతమ్మగునె? అంతయు ధర్మముచేత నిల్చెడిన్

కాయము కాదు శాశ్వతము; కావు సుఖమ్ములు తృప్తి లేక; నా
నాయము జీవితమ్ము పవనాశము కాలము తేవు సౌఖ్య మీ
ఆయుధముల్ దురాశకు అహంకృతికిన్ ఘన దోహదమ్ములం
తే యగు ఎంచి చూడు భవదీయ చరిత్రము నేను నాగమా!

పో యిక స్వేచ్ఛగా బ్రతుక పొమ్ము ప్రపంచము నందు; నష్ట సం
ధాయకురాలవై నను ప్రతాపము శౌర్యము నందు నేరికిన్
నాయకురాలివే! బ్రతుకు నాల్గుదినమ్ములు శాంతి దీక్షతో
నాయకురాల కమ్ము పలనాటికి; పొమ్ము శుభమ్ము కల్గెడిన్!

నాగమాంబ బ్రహ్మనాయని బోధతో
మనసు మారి చెమరు కనులతోడ
బ్రహ్మనాయు పాద పద్మములను వ్రాలి
వందనములు సల్పి వదలె కొలువు.

నలగాముడు:-

నను మన్నింపుము ! దూరదృష్టి విడిచి నే నాగమ్మ ఆడించు తీ
రున ఆన్నాళ్ళును మూగ, గ్రుడ్డి నయి నోరున్ కన్నులన్ మూసి నా
శనమున్ తెచ్చితి మాతృభూమికి! దురాశాపూరితుం డెవ్విధిన్
కననౌ శాంతిని ? పెద్దనాన్న ! నను నల్గామున్ క్షమింపన్ కదే!

నలగాముం డిపుడీ ధరిత్రిప్రభుడై నైర్మల్యసిద్ధాత్ముడై
పలుకంబో డిట పెంచి పెద్దరికమున్ పై పెట్టి నా తండ్రితో
తులయౌనా పెంపు నుతింతి? శ్రీ బ్రహ్మనకు సంతోషమ్ము కల్గింపగా
కలనన్ నాశముగాక నిల్చితివి నల్గాముండ ! నీ బిడ్డడన్ !

దొడ్డగు ఆలపోర్వులను తోలితి దేశము దాటిపోవు; నా
బిడ్డను అల్లునిన్ కలిపిపెట్టితి కామున; నాదు వంశమున్
గొడ్డలితోడ కొట్టి పడగొట్టితి బంధుల నెల్లవారి; నా
'చడ్డకు' కల్గదే ఫలము చేరను కాలుని సన్నిధానమున్

ఇతడు నలగాము డిదె కత్తి ఇచ్చు నిపుడె
మంత్రివై పలనాటికి మరలివచ్చి
ఏలుకొనుమయ్య ! బ్రహ్మనా ! ఏలుకొనుము !
మరల వెలుగును పలనాటి మహితకీర్తి !

అని పలికి నలగామ మహాప్రభుండు
కత్తి బ్రహ్మన కిచ్చి తా కనుల నీరు
ఒత్తుకొని నిల్వ; బ్రహ్మన్న ఊరడించి
అతని కౌగిలించి ప్రియము లాడె నిటుల.

బ్రహ్మన్న:-

శివుని ఆన లేక చీమైన కుట్టదు;
పెద్దలాడునట్టి సుద్ది ఇద్ది!
నాగమాంబ, నేను, నలగామనృపుడు కూడ
కర్మచేత పెనుకలిసినాము.

నిన్ను మన్నింప శిక్షింప నేనెవండ!
అన్నిటిని చూచు దేవుడే అరయుగాత!
కర్మబద్ధుల క్రియలలో ధర్మమేమొ
కర్మవశులకు తెలియగా కలుగు నొక్కొ!

ప్రజలు:-

అరుదెంచినాడమ్మ! ఏ తాంబతో గూడ
పలనాటి ప్రజల సౌభాగ్యరాశి!
వచ్చినాడమ్మ! నిస్వార్థ సుశీలుడు
అర్థుల పాలిటి అమర తరువు!

దయచేసి నాయమ్మ! తన బిడ్డలను బలె
ప్రజగాచు మంత్రి సంప్రథిత యశుడు!
తనుదెంచి నాయమ్మ! సకలప్రపంచమ్ము
జోహారు పల్కు తేజోమయుండు!

నేడు మాచర్ల పౌరుల కీడు తొలగి
బ్రహ్మనాయని దర్శన భాగ్యమందు
అతుల సుఖముల ఎల్లర మందుకొనగ
రండు! రండమ్మ! పోదము, రండు! రండు!

ఈ మహాభక్తుడే ఏనాడు పలనాడు
సరిచేతి కాపుతో నరయువాడు!
ఈ బల్ విరాగియే ఈక్షణ మాత్రాన
సర్వప్రజా సౌఖ్యసాధకుండు!
ఈ రాజయోగియే మారాజు నలగాము
కనుసన్న పాలింప కలుగువాడు!
ఈ శాంతి దూతయే ఏదిన వైరుల
కెప్పుడు భయమ్మై ఒప్పువాడు!

భక్తియుతమైన ఇతని విరక్తిలోన
రక్తి పరిజలపై అది దేశభక్తి యుతము
భక్తియు విరక్తియు యుక్తియు శక్తి కలుగు
బ్రహ్మనాయుడు మరలె మా భాగ్యవశత!

“తా నతి మూఢాత్ముడై సురల తక్కువ సేయుతలంచి మించుచున్
పూనిక పుణ్యవేదములు ముచ్చిలి దాగిన సోమకాసురున్
మానక వెంట నంటి పరిమార్చి, విధాత కొసంగి వేదముల్
మీనమవై కృపాబ్ధి! అనిమేషుల బ్రోవవె! చెన్నకేశవా!

అందరు రాక్షసుల్ దివిజులైక్య బలోన్నతి తేజరిల్లగా
మందర పర్వతమ్మునట మానక కవ్వ మొనర్చి త్రచ్చినన్
కొందలమంద వెండిమది క్రుంగగ, కూర్మమవై ధరించి ఆ
నందరసప్రదా! అమృత నాట్యమొసర్పవె! చెన్నకేశవా!

పటుతర దర్పమందు ధర బాహుబలమ్మున చుట్టి ఎత్తి సం
కట పడ సర్వభూతములు కర్కశమూర్తి హిరణ్యనేత్రుడుం
తట పడవేయ సంద్రమున ధారుణి సత్కృప నుద్ధరింపవే
కిటివయి! సర్వదేవతలు కీర్తన సేయగ! చెన్నకేశవా!

‘హరి’ అని పల్కువా డపుడె అంతకు చుట్టము; తన్నబిడ్డయే
పరమప్రియుండు విష్ణునకు, భక్తిపరుం డతి లోకమూర్తి; దు
ర్భర మవమాన మా అనుజభంగము; పుత్త్రుని బాధపెట్టినన్
నరమృగ మూర్తివై దనుజ నాశము సేయవె చెన్నకేశవా!

బలివలనన్ పరాజితులు బాధితులై అమరుల్ వనాలలో
అలమట లొందుచుండగను, అమ్మ విషాదము త్రోయనెంచి, ఆ
బలికడ కేగి దానమును పట్టి త్రయంబగు పాదదేశముల్,
నిలుపవె దేవరాజ్యమును, నిర్జిత దానవ! చెన్నకేశవా!

ఇరువది ఒక్కమారు జనయిత్రి విషాదముతోడ నిన్ను సం
గర ఘనకీర్తిమంతు అధికంబుగ పేరునపిల్చి ఏడ్చుటన్
ఇరువది ఒక్కమారు ధరణీశుల నెల్లర చంపివేయవే
పరశువు పూని తల్లి ఋణభారము తీర్చగ చెన్నకేశవా!

జనకుని ఆనగా అల ప్రశాంత నివాసము చేయుచుండగా
జనకజ దొంగిలించి చనె శత్రువు రావణు; డంతటన్, విభీ
షణుని సహాయమున్ గొని, నిశాచరవర్గము నెల్ల చంపవే!
జనములు రామరాజ్య మన చాటిరి నేలవె! చెన్నకేశవా!

పాతకుడైన కంసవిభు పంపున బిడ్డల చన్నుపాలతో
పూతన చంపుచుండ, విషపూరము స్తన్యముతోడ నెత్తుటిన్
ప్రీతిగ గ్రోలి లోకముల వేదన పాపవె చిన్ని కృష్ణ! ఆ
బూతిని వ్రేతలెల్ల కని బొమ్మర వోవగ! చెన్నకేశవా!

నిద్దురలోన మున్గిన ఘనీభవ రాగ రసస్వరూపమౌ
ముద్దుల భార్య; రాహులుడు పుత్త్రుడు; వీడితి వొక్క ముద్దుతో
అద్దమ రేయి లోకమునకై తపియించి తపించి జ్ఞానివై
బుద్ధుని పేర శాంతికయి బోధ లొనర్పవె చెన్నకేశవా!

కలియుగమందు భూతలము, కావర మెక్కిన భీతిలేని పా
పులకును, మిత్రఘాతులకు, ముచ్చులకున్, చెడువారి కెల్లనున్
నిలుకడయ్యె, మహాత్ముల మనీషలు నిల్వగ నీడ లేనిచో
కలికిగ వచ్చి ధర్మముల కాచెద నీవయి చెన్నకేశవా!"

అనుచు ప్రార్థించి, భూమి సాష్టాంగు డగుచు
బ్రహ్మనార్యుడు ప్రణతులు వలుకు కొనెను;
చెన్నకేశవు గుడిలోన చేరియున్న
ప్రజల కానాడు కన్నుల పండువయ్యె!

బ్రహ్మనాయుడు లేచి విభ్రాజితోర్ధ్వ
నైగ నిగ్గ్య కాంచన సమాన మగు కంచు
గంట మ్రోయించినాడు; దిగంతములను
మారుమ్రోగెను పల్నాటి పేరు తెలియ!



పలనాడు

నాడు మ్రోసిన ఘంటా నినాదములను
నేడు వినగలమోయి! విన్పించునోయి!
తొంతగాల తెల్గుల శక్తి గూలుతు దెచ్చు
వీరపల్నాటి ఘంటల పిడుగు మ్రోత!

గుండె జలదరించు కొగ్గి వారల కెల్ల;
యువకులకు రక్త ముడికిపోవు;
పడిన లేవలేక, పలనాటి కత విని
మెలియతిప్పు మీసములను ముసలి!

ఆరిపోని తెల్గుల మహా పౌరుషమ్ము!
జారిపోని తెల్గుల దయాసార గుణము!
మారిపోని తెల్గుల కృపామహిత శక్తి!
వీరపల్నాటి కతలలో వెల్లివిరియు!!



కృతజ్ఞతాంజలి

"సశ్వరమ్మైన జీవితపు నాటక మం దొక కావ్యకల్పనే
శాశ్వత కీర్తి దాయకము; చచ్చిన మాయని కీర్తిగల్గు ఈ
విశ్వమునందునన్ కవికి," తెల్విరు చూపిన వారణాసి కో
టేశ్వర శర్మగారికి ఘటించెద అంజలి భక్తిపూర్ణతన్ !

"కాదని వాదులాడుకొన గల్గిన స్నేహమునందు, నాదియున్
నీ దను భేదభావములు నిండని మైత్రిని; నీది నాదిగా
ఔదల దాల్చి కావ్యమున కచ్చిన రూపము తెత్తునా ?" చతు
ర్వేదుల రామశర్మ అన విన్న కృతజ్ఞత పొంగె కన్నులన్

అడిగిన వాని కోరికల కాదరమీయని దుర్దినమ్ములం
దడుగక మున్న స్నేహితుని ఆశయమున్ గురుతించి రూప మే
ర్పడ శ్రమియించి మైత్రికి సుభాషితముల్ పలికింప బూని రీ
గడుసు దనంపు మిత్రులకు కన్నులతోన కృతజ్ఞ తాంజలుల్

మనుజుని నమ్మలేని అనుమానము సర్వుల కల్గచేయగా
ధనము ప్రధాన సాధనము; దానిని లెక్కిడ నట్టి వారలే
ఘనులు, మహాత్ములా ప్తహిత కాముకు లట్టిడి మిత్రబృంద మా
కసకము కావ్యకన్యకిడ గల్గిన వారల ప్రస్తుతించెదన్ !